నూతన ఐక్య ప్రజా సంఘటనకు

యువకులు ముందంజవేయాలి



1948

YOUTH UNITE! FORWARD FOR LASTING PEACE
WORLD FEDERATION OF DEMOCRATIC YOUTH

ఏప్రియల్ 1

ఆంధ్ర యువజన | **నవయుగ** | ఫెడరేషన్ పక్షపత్రిక

సంపుటి 2 | 1948 ఏప్రియల్ 1 | సంచిక 3

సంపాదకీయం

ప్రజా సమీకరణతో నిర్బంధవిధానాన్ని అరికట్టండి

నేడు దేశంలో పోలీసురాజ్యం తాండవిస్తోంది. ప్రజల పౌరసత్వ హక్కులు హరించబడ్డాయి. రౌలట్ చట్టాన్ని మరిపించే చట్టాలతో 'స్వతంత్ర' భారత దేశం పరిపాలింపబడుతోంది. బెంగాలులో కమ్యూనిస్టుపార్టీ నిషేధింపబడ్డది. దేశమంతా కమ్యూనిస్టు కార్యకర్తల అరెస్టుకు రైతు, కూలీ, ట్రేడ్‌యూనియన్, యువజన, విద్యార్థి కార్యకర్తల ఆచూకీలు తీయుటకు ప్రభుత్వ "వేటకుక్కలు" గాలిస్తున్నాయి. బెంగాలు విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శిని శ్రీమతి గీతా బెనర్జి, ఆంధ్రరాష్ట్ర యువజన ఫెడరేషన్ కార్యవర్గ సభ్యుడు శ్రీ నారాయణ విచారణలేకుండా డిటెయిన్ చేయబడ్డారు. ఈ నిర్బంధ ప్రవాహంలో అనేకమంది యువజన, విద్యార్థి కార్యకర్తలు రహస్యజీవితం గడపవలసి వచ్చింది. ఒక ప్రక్క "స్వతంత్ర" భారతదేశ "రాజ్యాంగ చట్టంలో" ప్రతిపౌరుని హక్కు, సభా, సమావేశ స్వాతంత్ర్యం గ్యారంటీ చేయబడును. అని బాకాలూదుతూనే నెహ్రూ ప్రభుత్వము దేశంలోని రాజకీయ నాయకులకు, ప్రజాసంస్థల కార్యకర్తలకు ప్రసాదించిన "స్వాతంత్ర్యము" యిది. కాంగ్రెస్ ప్రభుత్వాలు యీ ప్రజావ్యతిరేక పంథాను ఎందుకు అనుసరిస్తున్నాయి?

కాంగ్రెస్‌నాయకులు గద్దెఎక్కి 2 సంవత్సరములు పూర్తయింది. కాని ప్రజలప్రయోజనాలకై కించిత్తు ప్రయత్నమైనజేసిన పాపాన పోలేదు. పైపెచ్చు పెట్టుబడిదార్ల, షావుకార్ల, జమీందార్ల ఏజంట్లుగా పనిజేస్తున్నారు. ఎన్నికలనాడు ప్రజలను మభ్యపెట్టి ఓట్లు సంపాదించుటకు చేసిన వాగ్దానాలను గుర్తుజేసిన ప్రజలపై తుపాకులను ఎక్కుబెట్టారు. ఆర్థికమాంద్యం దేశంలో ప్రారంభమయింది. దీని దుష్టఫలితాలను నేడు ప్రజలపై రుద్ది జమీందార్ల, పెట్టుబడిదార్ల రక్షణకు పూనుకొన్నారు యీకాంగ్రెస్‌నాయకులు. పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థకు నేటికాంగ్రెస్ ప్రభుత్వాలు కావలికుక్కలైనాయి.

ప్రజాసామాన్యం నూతన జీవిత పరిస్థితులను వాంఛిస్తోంది. తుప్పుపట్టిన సామ్రాజ్యవాద ఆర్థికవ్యవస్థను సమూలంగా నాశనంజేయ కంకణంకట్టుకొంది. సామ్రాజ్యవాద ఆర్థిక విధానంనుండి ఉద్భవించిన నిరుద్యోగం, దోపిడీ మున్నగు విషఫలితాలను నిర్మూలించుటకు తమ వర్గసంఘాల నాయకత్వాన సమాయత్తమవుతున్నారు, రైతులు జమీందార్ల దోపిడిని వీరోచితంగా ఎదుర్కొంటున్నారు. మధ్యతరగతి ప్రజలు తమ హక్కులకొరకు పోరాటం ప్రారంభించారు. ఈ ప్రజాసమీకరణతో పెట్టుబడిదార్ల ప్రయోజనాలను నిలబెట్టనున్న కాంగ్రెస్ ప్రభుత్వాలకు గంగవెర్రులెత్తాయి. 'స్వతంత్ర' ముసుగును అవతల పారవేశాయి. సామ్రాజ్యవాదుల చట్టాలను మరపించు చట్టాలతోను జలియన్‌వాలాబాగ్‌ను జ్ఞప్తికితెచ్చు హింసాకాండతోను యీప్రజాప్రవాహాన్ని తుడిచిపెట్ట బూనుకొన్నాయి. ఈ పంథాయే నేడు దేశమంతటా అమలు జరుపబడుతోంది.


దీనికితోడు తెలంగాణా గెరిల్లాయోధులచేత నైజాం కబంధుని హస్తములనుండి విముక్తిజేయబడిన రెండువేల గ్రామాలు కాంగ్రెస్ నాయకులకు కంటకంగా వున్నాయి. తెలంగాణాలో ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీలు యీవిముక్త గ్రామాలలో 'దున్నేవాడికేభూమి' అనే సూత్రాన్ని అమలుపర్చడం గ్రామప్రభుత్వాలను నిర్మించడం, తలచుకొన్నప్పుడల్లా నేటి యీప్రభుత్వ నాయకుల గుండెలు గుభేలుమంటున్నాయి. ఆంధ్రప్రజానీకమే గాదు భారత ప్రజలే వీరతెలంగాణా మార్గాన ముందుకుసాగిపోతూ, దున్నేవాడికే భూమి, అనే సూత్రాన్ని అమలుపర్చ బూనుకుంటారని పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను నిర్మూలించి నూతన ప్రజాస్వామిక పరిపాలనా నిర్మాణానికి పూనుకొంటారని పెట్టుబడిదారీ ప్రతినిధులైన నేటి ప్రభువరేణ్యులకు హడలుగా వుంది. ఇందుచేత విముక్త తెలంగాణా నైజాం నవాబుకే గాక మన కాంగ్రెస్ నాయకులకు కూడా మింగలేని వెలక్కాయ అయింది. తెలంగాణా ప్రజాపోరాటం నిరత్యంతరంగా ముందుకు సాగితే తమ అస్థిత్వానికే భగంకల్గించేదయింది. అందుచేత ఇండియన్ యూనియన్‌నుండి ఈప్రజాపోరాటానికి ఎట్టిసహాయ మందకుండా జేసి, నైజాం నవాబుతో ఒడంబడికలు జేసుకొని, సరిహద్దులలో "శాంతి భద్రతలు" ఏర్పరచి విముక్త తెలంగాణాను తుడిచిపెట్ట నెహ్రూ పటేల్ సుబ్బరాయన్‌లు పూనుక్రొన్నారు. తెలంగాణా ఉద్యమానికి ప్రజా సానుభూతిని సమకూర్చు ప్రజా సంఘాలపై తీవ్రనిర్బంధ విధానంప్రయోగించారు. ఇండియన్ యూనియన్ పోలీసులను నైజాముకు సాయమిచ్చి తెలంగాణాను వెన్నుపోటు పొడిచారు.

యూనియన్ ప్రభుత్వం, దాని రాష్ట్రమంత్రివర్గాలు అనుసరిస్తున్నఈ ఫాసిస్టు పోకడలను ఎదుర్కొనుటకు ప్రజలు ముందంజ వేయాలి. ఈ నిర్బంధవిధానం ఒక పక్షం మీద, ఒక వర్గంమీద ప్రారంభించింది కాదు. ప్రజా జీవితాభివృద్ధికోరే ప్రతిపార్టీని దెబ్బగొట్టుచే యీ నిర్బంధవిధాన [illegible]యుం. నూతన జీవితాన్ని వాంఛించే ప్రతివ్యక్తి, దోపిడీ, నిరుద్యోగాలకు స్వస్థిజెప్పనెంచే [illegible]తి మానవుడూ యీ నిర్బంధ విధానమును [illegible]

మిగతా 15 వ పేజీలో



'చేప' అని మ్రింగబోతే 'మొసలై' పట్టుకుంది





ఆహాహా! స్వతంత్రం! స్వతంత్రం! వచ్చింది స్వతంత్రం!! జాన్‌బుల్‌గాడు లంగ ఎత్తాడు. పీడ విరగడై పోయింది. మనం సంపూర్ణ స్వతంత్రులం. మనముద్దునాయకులు - మంత్రులు పదేళ్లు - మన సొంతనాయకులే - అక్కడ ఢిల్లీలో ఇక్కడ మద్రాసులో. కళావార్లు - సుబ్బరాయన్‌లు! ఎంత ఠీవిగా - రాచఠీవిగా పీఠాలలంకరించుకూర్చున్నారో చూడండి! ప్రజానాయకులు! మహానుభావులు! కిరీటం లేని చక్రవర్తులు!! జాతినేతలు! వారి ప్రక్కన పొంచున్న ఆ మూడు రంగుల జెండా చూడండి: ఎంత చక్కగా గాలిమబ్బులతో దోబూచులాడుతుందో హాయ్! హాయ్!

అంతా. ఆసేతుహిమాచల పర్యంతం వెన్నెల వైకుంఠం! కలకత్తా, మద్రాసు, బొంబాయి ఓ! మహానగరాలు! ఆ రాచబాట ల్లోని వైకుంఠసౌధాలు, ట్రాములు, బస్సులు, టాక్సీలు, గుర్రబ్బళ్లు ఓహోహో!: ఎక్కడ చూచినా స్వతంత్ర పరవశత్వం!

ఛీ! ఛీ! అదేమిటి. ఆమూలమూలల్లో ఆమూకలేమిటి, ఆ గావుకేకలేమిటి! హోటళ్లు రాజ్‌మహాళ్ళు, ఇంపీరియల్ గ్రాండ్ అండ్ గేట్ ఈస్టరన్ వుడ్‌లాండ్స్, హోటళ్ళలో పనిచేసే పనివాళ్ళకూడా వచ్చిందీ ఈపక్ష పాతరోగం! చావమనండి వెర్రిపీనుగుల్ని. మాదొరసానులు, దొరలు, మా జమీందారులు, మా జమీందారిణీలు, మాభూస్వాములు - మాఅన్నపూర్ణమ్మలు, మాపిచ్చితండ్రులు, మాపిచ్చి తల్లులూ హాయిగా స్వేచ్ఛగా చల్లటి. మెత్తటి వెన్నటి ఖద్దరువలువల్లో, ఆమూలసౌధాల్లో, హాయిగాస్వేచ్ఛగా కాలుమీదకాలేసుకొని త్రివర్ణ పతాకఛాయల్లో ఎంతో శాంతిగాబ్రతుకుతున్నారు "మనం స్వతంత్రులం" ఆమాట అనడానికి అర్హులు నాపిచ్చితండ్రులే. స్వతంత్రానికి అసలు వారసులు వాళ్ళుగాని ఈఅల్లరిమూకలా? ఛా! ఛా! అదిగో ఇంకాఉన్నారు - చూడండి ఆ బానలంతేసి పొట్టలువేసుకొన్న మాబాబులు, రాజకీయవేత్తలు! చ్చొచ్చొచ్చో! ఆపొట్టనుండి చూడండి ఎంతరమ్యంగా చిమ్ముతున్నదో బంగారు ఊట!

బ్యాంకుల్లో - బేలన్సులూ, బజార్లలో - బ్లాక్ మార్కెటింగ్‌లూ, మహాసమృద్ధిగా పెరిగిపోతున్నాయి. ఇనప్పెట్టెలు సిరిసంపదలతో మూలుగుతున్నాయి, వినండి మాషాహుకారీ బిడ్డలేమంటున్నారో "నిజమైన స్వతంత్రులం మనం" అని ముమ్మాటికీ నిజం! నిజం!

ఓహోహో! నిజంగా స్వతంత్రులం! రెండు దేశాలు-పాకిస్తాన్, ఇండియాలు-రెండూరెండే-స్వంపూర్ణ స్వతంత్రంతో మిలమిల మెరిసిపోతున్నాయి.

ఇక్కడ-డెమాక్రటిక్ రిపబ్లికనులు, అక్కడ ఇస్లామిక్ డెమాక్రాట్లు! నేత్రపర్వం నేత్రపర్వం!! నవాబు లంటారు: "మేమసలు పుట్టింది డెమాక్రసీముద్రలతోనే" అని. మహారాజులు మాత్రమో, "రిపబ్లికానిజమే మాజీవితధర్మం" అని. అదంతా స్వతంత్ర ఫలదానం! శాంతిరాజ్యం! రామరాజ్యం!!

అటు చూడండి - ఆ పొలాల వైపు - ఎంత పచ్చగ పండి వొరిగి రత్నరాసుల్లా ఉన్నాయో! జమీందార్ల ఆ గిడ్డంగులు రాజనాల రాసులతో నిండిపోతుంటే మీ గుండెలు నిండి ఉబ్బి తబ్బిబ్బవ్వడం లేదూ? ఆ పాడి పశువులు - మా చల్లటి గోమాతలు - కుంభవృష్టిగా కురిపించే పాలు క్షీరసముద్రాలై. వాటి తరంగాలు ఉప్పెన్లు ఉప్పెన్లుగా వచ్చి మీకు తేనుపులు తేవడం లేదూ?

ఇక ఆ పండ్లతోటలవేపు చూడండి! చెట్లపై విరగపండిన ఆ పళ్ళన్నీ మిగలముగ్గి రసధారలు భూతలంపై జారి మహాప్రవాహాలై ఎంతవడిగా పరిగెడుతున్నాయో! ఆ పూల తోటల్లోనో - మధుర మకరందధారలు ఊరికే వర్షించడమేగా! మాయదారి కలానికి చాతగడం లేదుగాని, ఎంత చచ్చినా - పాడుది ఏ కాళిదాసునో అయిపోతేనా, ఎంత బాగుండిపోయేది - ఆ మహత్తర స్వతంత్రాన్ని కసిదీరా వర్ణించిఉండేవాణ్ణి కదా!

ఇంతకీ - కోటీశ్వర్ల కొట్లలో కోట్లు - ఇనప్పెట్టెల్లో బంగారమ్ముద్దలు - భూస్వాముల గాదుల్లో రాజనాల రాసులు! తెగమూలిగిపోతూ ఒక్కటే గోండ్రింపు! స్వాతంత్ర్య భానూదయంతో పాటేవచ్చిననవవసంతోత్సవం సిరిసంపదలు! పాడిపంటలు! కలకవైకుంఠం!

(16 వ పేజీ తరువాయి)

నవయుగపై నైజాం నిషేధం

ఉన్నవిషయం చెపితే ఉలుకెక్కువని, నవయుగ నైజాంసంస్థాన పాలనలో తెలంగాణా సోదరుల కష్టాలను, వారివిప్లవయుత పోరాటాన్ని ఆంధ్ర ప్రజానీకం ముందుకు తీసుకుపోతోంది. కొద్దిరోజుల క్రిందటే, నైజాం షాహివారు కినుక వహించారు. మధిరలో నవయుగ అమ్ముతున్న ఏజంటును పట్టుకని కొట్టటం, రోజల్లా పోలీసు లాకప్‌లోపెట్టడం జరిగింది, ఇప్పుడు "మచ్చపెళ్ళి" మాయతెరను చీరి నిజరంగును ప్రదర్శించి, తెలంగాణా సోదరులకు జరిగిన అన్యాయాన్ని ద్రోహాన్ని బట్టబయలు చేస్తూంటే తనపాలిటి నమ్మెట పెట్టయిందని, నవయుగను సంస్థానంలో నిషేధిస్తూ ఫర్మానా జారీచేశారు. "ప్రజాభక్షకనాజీ నైజాం వినాశకాలే విపరీత బుద్ధిః" అని గెరిల్లాల దెబ్బలకు, 'వూళ' పెట్టున్న ఈవరదునక్క మేకపోతు గాంభీర్యంతో తన స్థిరత్వం కోసం తుదిప్రయత్నంగా నవయుగను నిషేధించి ఆంధ్రయువలోకంపై సవాలు విసిరింది. మాటలలోకాక చేతలలోనే ఆంధ్రయువలోకం సమాధానం నైజాంకు ఇస్తుంది. ఇప్పటికన్న ఎక్కువగా నవయుగ, ఫాసిస్టు పోలీసు రజాకార్లను, సుబ్బరాయన్ వేట కుక్కలను కలంపోటుతో కాటు వేస్తుంది.

చిన్న కథ

ఖైదీ

★

యస్. టి. రంగాచారి

"నువ్వు ఆజాద్‌వి. మళ్ళీ వచ్చావేం" అంటున్నట్లుగా ఇనప కటకటాలు కిర్రు కిర్రుమని మూసుకున్నాయి.

"మర్మమెరుగని మానవుడివి. నీ జీవితమింతేలే" అని వెక్కిరిస్తున్నట్లుగా తాళము క్లిక్‌మంది.

ఆ ఖైదీ రామలాల్‌వైపు ఆదోరకంగా "మనం ఆత్మీయులం సుమా" అన్నట్లు చూశాడు. వార్డెన్ రామలాల్ తాళం చెవుల గుత్తి ఊపుకొంటూ నిర్లక్ష్యంగా పక్కగదికి వెళ్ళిపోయాడు. ఖైదీ వెన్ను నిమురుకుంటూ గది అంతా పరీక్షగా చూస్తున్నాడు.

సరిగా అదేగది. అతను ఎన్నిసార్లు వదిలిపెట్టాలనుకున్నా అదిమాత్రం అతన్ని వదిలిపెట్టలేదు. "జీవం లేకపోతేఏం, నాకూ స్నేహధర్మం తెలుసు" అంటున్నట్లుగా నోరుతెరచి తనపాతస్నేహితుని ఆహ్వానించింది. అతని యువకరక్తమంతా అందులోనే ఇంకిపోయింది.

చాలాకాలంక్రితం-ఒకటా రెండా పది సంవత్సరముల క్రితం - జనసంద్రం ఘోషపెట్టింది. ప్రజావాహిని వెల్లువలై అలలు అలలుగా ఉవ్వెత్తునలేచి కాలగర్భంలోని నల్లరాయిని ఢీకొంది. ఆ జలరాసిలో అతనొక బిందువు.

"భూమివంటి తల్లిలేదురా.
భరతగడ్డ విన్నుగన్న తల్లేరా"

అని శ్రావ్యంగా పాడుతోంటే అందరితోటి అతనూ వెళ్ళాడు మీటింగుకు. 'స్వరాజ్యము మా జన్మహక్కు' అని అందరూ నినదిస్తోంటే అతనూ శబ్దించాడు. "దేశమాత దాస్యశృంఖలాల్" అని తరంగాలముంపు వచ్చినప్పుడల్లా ఇల్లు వాకిలి మర్చి అతనూ సోదరులతోపాటు త్రివర్ణజండాచ్ఛాయను నిల్చాడు. "బానిసీడు బ్రతుకేలరా" అని గగన తలమంతా ప్రతిధ్వనించినప్పుడు "విజం....విజం" అతని పెదవులు పలికాయి. ఇనప సంకెళ్ళు ఘల్లుఘల్లుమని హృదయాన్ని కృంగదీసి అంధకారంలోకి పడలాగాయి. అప్పుడూ ఈ రామ్‌లాలే, ఈ గదే, ఈ కిటకటాలే స్వాగత మిచ్చాయి.

ఒంటరి జీవితం ప్రారంభమయి ఘడియ కాకుండానే హృదయం గురగురమంది. మాతృదేవి కరచరణాలను బంధించిన ఆపాషాణపు గుదిబండని ఢీకొనే ఆప్రళయ కాలంలో విశ్రాంతికి తావులేదు. నాలుగు గోడల మధ్య బిక్కుబిక్కుమంటూ ఆ అంధకారచ్ఛాయలలో ఇల్లు, వాకిలి, ఇల్లాలు కళ్ళల్లో మెదిలారు.

క్రొత్తకాపురమైనా సీతలాంటి ఇల్లాలులేదనీ పిచ్చెమ్మత్త అదృష్టం అనీ-మాణిక్యంలాంటి భార్య అతనికేం వచ్చని సంసారం అనీ అందరూ అంటూంటే ఆకాశాన్ని అందుకున్నట్లనిపించేది అతనికి. చూడినలని అత్తగారు చలినిడితెచ్చి "తొలికాన్పునాయనా" అంటే ఓరకంట భార్యను చూస్తూ ముసిముసి నవ్వులు నవ్వుకొన్నాడు.

మధుర స్మృతులు తలచుకొన్న కొద్దీ విచారమెక్కువయింది. "పసిపాప బానిస భారతదేశంలో", "బానిసీడు బ్రతుకదేలా" తలంపుకొచ్చి మరీ మరీ క్రుంగిపోయాడు. "పాపడి బానిస బ్రతుకు కాకూడదు, స్వతంత్ర భారతదేశంలో స్వతంత్ర బిడ్డగావాలి"- అతని హృదయ కుహరం మార్మోగిపోయింది. జీవనాడు లుప్పొంగినాయి; రక్తాణువులు గర్జించాయి. ఇనపకటకటాలు, కొండరాళ్ళు ఉప్పెన నాపలేకపోయాయి. "విజయమో వీరస్వర్గమో" సమర శంఖం పూరించాడతను. ఊరూనాడూ కలయ తిరిగాడు. కాని ఇనుపగోళ్ళ పిడికిలి యావద్భారతాన్నీ ఆవరించింది. అతన్ని హింసావాది అంది, శాంతి భక్షకుడంది, విప్లవకారుడంది. తరిమి తరిమి వికాల అంధకారంలోకి త్రోసింది. యావజ్జీవం.... యావజ్జీవం.

ఎంతగానో పరితపించాడు. కదలనివ్వని కాళ్లూ, సాగనివ్వని చేతులూ-ఏం లాభం ఎంత విచారించి. "నలుబదికోట్ల బిడ్డల తల్లి ముంజేతగుదిబండ" అతని హృదయాన్ని వ్రయ్యలు చేసింది. ప్రతి నెత్తురుచుక్కా కన్నీరై కారింది. వేలకు వేలు అసంఖ్యాకంగా, తెల్లదొరల చల్లనిపాలనకు తమ నెత్తురువారబోశారు. ఢిల్లీకోట బురుజులు ఎర్రబారి జిగిల్ జిగేల్ మని మెరిశాయి. కాలవాహినిలో పది సంవత్సరాలు క్షణంలా మునిగిపోయాయి. అతనిలాంటి త్యాగుల ఫలితం వేగుచుక్క పొడిచింది. రెండు శతాబ్దాల తర్వాత ప్రథమంగా దేశమాత చిరునవ్వు నవ్వింది. స్వతంత్ర భానోదయరేఖలు తేవురించాయి. స్వతంత్రగడ్డపైఇద్దాజీవిగాబ్రతికేందుకువిశాల అంధకారంనుంచి బయటపడ్డానని అతనాశించాడు. "ఇకదాస్యభారతికాదు. స్వర్ణభారతి. జీవనదులు పారుతాయి, రాజనాలుపండుతాయి. దోపిడీలు, దొంగతనాలు ఉండవు. స్వేచ్ఛ సమత్వం, సోదరత్వం" - ఈ ఆలోచనా పరంపరలో తన్మయుడయ్యాడు.

ప్రభుత్వం మనది. మననాయకుల ఇష్టానిష్టాలు ప్రభుత్వానికి గిరిగీస్తాయి. "ఉత్సవం నాటికి రాజకీయ ఖైదీల విడుదల"అని పెద్ద పెద్ద శీర్షికలతో పత్రికలన్నీ పేజీలు నింపాయి. ఆ ముహూర్తం కోసం ఎదురు చూస్తున్నాడతనూ.

వేయిపిడుగులు పడినా సహించేవాడేమో కాని 'ఖైదీ - క్రిమినల్ ఖైదీ' అన్న ప్రభుత్వ మేమో అతన్ని దహించివేసింది. ప్రభుత్వంతోపాటు దస్త్రాలుకూడా స్వీకరించిన నాయకమ్మన్యులకు కాగడాబెట్టి వెతికినా అతని రికార్డులో మంచి గోచరించలా. శృతిమించి ప్రజాపోరాటాలను తీసుకురావటం, 'చల్లని పాలన ప్రభువుల, బూట్లు నాకే విశ్వాసమైన కుక్కల మొరుగుడు లెక్కచెయ్యక పోవటం చివరకు జైలునుంచి తప్పుకోవటం,పరాయి పాలనలోనే అనుకోండి-అయినా చట్ట సమ్మతంగా పోరాడాలిగా మరి — ఎన్నివిధాల అతని త్యాగాలకు విలువకట్టినా ఇంకాఇంకా పరిశీలించాల్సేఉంది. అతనొక విప్లవకారుడాయెను. అడకత్తెర బోనులో పదిసంవత్సరాల జీవితం రక్తమాంసాలను రాల్చి అశాంతను పెంచి పెద్దదాన్ని చేసింది. దాన్ని ఎముకలగూడుచూచి,సంతోషించి పకాలుమని నవ్వాలనుకొండ; కాని జవజవ క్రిందకు జారిపోయింది. హృద్రోగం హెచ్చిందతనికి. కటికిరాయిని కరుచుకొని కరుచుకొని వెన్ను తెంపేసింది.

దస్త్రాలు అతను విప్లవకారుడని ఘోషిస్తూనే ఉన్నాయి. తస్మాత్ జాగ్రత జాగ్రత్త అని హెచ్చరిస్తూనే ఉన్నాయి. 'జార్జిరాజు జన్మదినంపాటి మన స్వతంత్రదినం చెయ్యాదా అనీ, స్వతంత్రం ఇదేనా అనీ' ఎవరో పొలికేక పెట్టారు. అతను కాదు అతనిలాంటి అనేకమంది నిలిరిగి

దస్త్రీలు హింసావాదులని, ప్రేరపకులని, విప్లవకారులని ఘోషించాల్సి వస్తుందేమోనని పరిశీలకులు అభిప్రాయానికి వచ్చారు. పునర్విచారణ ప్రారంభమయింది.

వెన్నురణంముదిరిపోస్పటజుకు జేరాడతను. ఆనంద సౌధం చీట్లపేకముక్కల్లాగ టపాటపా పడిపోయింది. స్వతంత్రం వచ్చిందని రేడియో గర్జించి నెలరోజులవుతోంది. పండగలు పబ్బాలు చేసుకోకపోతే మానె. పోయిఇంటివి ఇల్లాల్ని తన పాపణ్ణి చూచుకునేందుకు నోచుకోలేదమో అతను! విచారణ పూర్తి అయింది. చట్టబద్ధంగా బ్రతికే అవకాశ మిచ్చింద తనికి ప్రభుత్వం. బ్రతుకు జీవుడా అని తెప్పరిల్లాడు. వెన్నుపూస ఆపరేషన్ జరిగి పదిహేనురోజులైనా ప్రయాణానికి ఓపికలేదు, క్షణమొక యుగంగా ఉంది. అప్పుడప్పుడు వెన్నుపూస కలుక్‌కలుక్ మంటోనే ఉంది.

ఎలాగో డాక్టరుగారి దయవల్ల బ్రతికిబయట పడ్డాడు. ఖంగు ఖంగుమని రూపాయిలు - జైల్లో పదిసం॥ల కంబళ్ళ పరిశ్రమ ఫలితం - పుచ్చుకున్నా ఐస్‌కంపార్టు మెంటువాడు మంచివాడు కనక నడ్డివాల్చేందుకు చోటిచ్చాడు. లేకపోతే వెన్నుపూసఎంతైనామారాముచేసేది. తెలతెలవారుతోనే బెజవాడలో దిగాడు. ప్రయాణ బడలికతో మాగన్నుగా కూలబడ్డాడు రిక్షాలో.

రిక్షా గతుక్కుమని ఆగి కన్నుతెరిచాడు. నల్లరాయిభవనాల ప్రతిధ్వనులతో చెవులు గింగెర్లెత్తాయి. "ఇక్కడకూడా...."గొంతులో గురగురమంది. రిక్షాపోయే సందుకూడాలేదు. జనం కిటకిటలాడుతున్నారు. చెలియలికట్టను ఒరుసుకుంటున్నట్లుగా జనాన్ని ప్రక్కకుత్రోసుకుంటూ పోయే ఊరేగింపునుచూస్తూ ఆలాగే నిలబడిపోయాడు. "స్వతంత్రభారత్ జిందాబాద్" అంటూ పిల్లలందరూ ఊరేగింపు ముందుకుచేరాలని పరుగెత్తుతున్నారు. "నాజీ నైజాం నశించాలి" ఊరేగింపు సింహనాదం చేసింది. "తెలుగుతల్లుల మానభంగం తెలుగుజాతి అంత్యస్థితి" ఒకస్త్రీ కంఠం ఉద్రిక్తంగా ఆక్రోసించింది. అతనికి హృదయంలో చెప్పరానిబాధ కలిగింది. స్వతంత్రగడ్డ నడిబొడ్డున విషనాగు విలయనృత్యం. మాతృకకు అపచారం. తెలుగుజోదులు సహించలేనిది. అంతులేని ఊరేగింపు అతనికి తీరని దాహం కలగజేసింది. "పసిగందుల పీకలు కొరికే నైజాం రాబందుపై...." "ప్రతీకారం ....ప్రతీకారం" అతనికి తెలియకుండానే సర్వజీవనాడులు గర్జించాయి. ఊరేగింపు మధ్యకు నడిచాడు. "తెలంగాణ సోదరుల విముక్తపోరాటం" భయదనినదాలలో అతనూ లయించాడు.

అతనికి చాలా ఆశ్చర్యంగా ఉంది, "స్వతంత్ర భారతదేశంలో నా? ఇది అంతా-నమ్మటమెట్టా. స్వరాజ్య మైదాన్‌లో ఎన్నో సంఘటనలు జరిగాయి. కష్టసుఖాలు చెప్పుకుంటే తప్పు పట్టింది పరాయి ప్రభుత్వం. 'మేము మాకు' అనేసరికి తెల్లదొరలకి కాళ్ళు వణికి ఖైదులకి ఖైదులే నింపారు. లాఠీలు నగ్ననృత్యం చేశాయి. ఉరికంబాలు నులివెచ్చని నెత్తుటిలో కరిగిపోయాయి. గుండె మొనల కరుకుకు ఫిరంగి నోళ్ళు మూసుకుపోయాయి. కాని, అదంతా పరాయిపాలనలో.



ర చ యి త

మరి ఈ నాడు ఈ ఘటనలు ఏమిటి, ఉపన్యాసంలో తప్పు ఏమీ కనిపించలే దతనికి. 'నైజాం యూనియన్‌లోచేరాలి' అది అందరూ కోరేదే. 'రాక్షసపాలన పోవాలి' కాదనేవారెవరు. అయితే లాఠీచార్జికి అర్థం. 'సోదర ప్రజలకు సాయం చేయాలి' సోదరులకి కాక శత్రువుకా సాయం చేసేది, 'పసికందుల" ఆలోచన సాగలా. గుండె బరువెక్కి ఎల్లాగో మైదాన్ నుంచి బయటపడ్డాడు. సరాసరి కార్లస్టాండుకు నడిచాడు. దోవలో ఎక్కడ చూచినా "ఇంతమందికి దెబ్బలు తగిలాయి అంతమందికి దెబ్బలు తగిలాయి .... పోయేకాల మొస్తే ఏముంది. ఇప్పుడనేం లాభం. అసలు వీళ్లకు ఓట్లివ్వటం బుద్ధితక్కువ. కనకపు సింహాసనముపై...." ఇదే వరసని దీవెనలు వింటూంటే అతని మనస్సు చివుక్కుమంది. "తనలాంటివారు నెత్తురు ధారబోసింది ఇందుకేనా. నైజాం గూండాలు మన ప్రాంతాలకి కూడా వస్తున్నారా? అన్నిదమ్ములే! ఏమోనబ్బా! పోతున్నాగా, పరగణాలో కాలుపెట్టిరా...." అతనికి వళ్ళు జలదరించింది.


కార్లోనూ ఇదే గొడవ. పేటదాటేసరికి కొత్తగా ఎక్కిన ఒకాయన "కొక్కిరేణిపై దాడి" అన్నాడు. అతనికి హృదయాఘాటం ఎక్కువైంది. కారుఇంకా త్వరగాపోతే బాగుండునని పించింది. కొక్కిరేణి విశేషాలు చెపుతూనే ఉన్నాడు కొత్తగా ఎక్కినాయన. "లూటీ — మున్సబు సత్యంగారింట్లోనే" కొక్కిరేణీకొచ్చినవాళ్ళు రెండుమైళ్ళలో అతని గ్రామం వదలి పెడతారా? ఏమో ఎవరు చూడొచ్చారు.

కారుదిగి గబగబా నడుస్తున్నాడు. పరిగెత్తినా అంతవేగంగా అతను వెళ్ళలేడేమో. వెన్నుపూస అదిరి బాధపెడుతూనే ఉంది. ఎండ ఏటవాలయినా చుర్రుమని ఒళ్ళంతా ముచ్చెమటలు కారుతున్నాయి. పళ్లు బిగబట్టి ఒకేఊపున పోతున్నాడు. పుంతలమ్మట అడ్డదారి బడ్డాడు. నక్కలు అక్కడక్కడ కుయ్ కుయ్ మని మూల్గుతున్నాయి. తాటితోపు దాటితే రెండంగలు గ్రామం. గ్రామము దగ్గిరయినకొలదీ 'కొక్కిరేణి తలుపులు' వెన్నాడుతున్నాయి. భయముగా పిడికిలి బిగించి ఒక్కలగూన కోరడిదాటి గ్రామము ప్రవేశించాడు. భయభ్రాంతుడై మ్రానులా నిలబడిపోయాడు. అంతా దగ్ధపటలం. మంటలు ఆకాశానికి ఎగబ్రాకుతున్నాయి. పురాతన కాశికాలయం మంటలలో ఫటేల్‌ఫటేల్‌మంది. తృళ్ళిపడ్డాడు. మరమనిషిలా కదిలాడు. అతని కట్టెదుట - కలగాదు నిజంగానే - ఎవరాపాపడు. ఇంకేముంది ముళ్ళమీసాల పంది కోరని కరుచుకుంది. బిగిసిబిగిసి కొంగరపోయిన పిడికిలి టాఫ్‌మని ఆ ఉక్కుశిరాన్ని వ్రయ్యలు చేసింది. 'పాపం ఎవరిబిడ్డో' అతనిహృదయం అలమటించింది. నలువైపులా మారణహోమం ముంచుకొస్తోంది, ఎక్కడనుంచో ఎవరో ఉరుకునవ్రాలారు. పెంగ్....పెంగ్....ఒకటి రెండు .... మూడు .... ఎన్నో అనంతంగా గుండాలను దుయ్యబట్టాయి.

కనుచీకటిలో "పాపం ఎవరిబిడ్డో" అనుకుంటూ బుజాన ప్రాణిలేని పాపని లాలిస్తూ

(మిగతా 13వ పేజీలో)

సోవియట్‌లో బిడ్డల



సర్వసాధారణంగా, సోవియట్ పాఠశాల లన్నింటిలోనూ, తల్లిదండ్రులకై ప్రత్యేకం 'క్లబ్బు'లుంటాయి. ఈ క్లబ్బులకు వచ్చి బిడ్డల పెంపకాన్ని గురించి అక్కడి సభ్యులతో చర్చలు జరపవలసిందని నాకు తరుచు ఆహ్వానాలు వస్తూండేవి.

మామూలుగా నన్నితరులడిగే ప్రశ్న లన్నింటినీ కలిపి ఒక జాబితా తయారుచేశాను. దీని వలన - సోవియట్ సమాజంలో తల్లిదండ్రులకు తమ బిడ్డల పెంపకంపట్ల ఎలాంటి శ్రద్ధాభక్తులుంటాయో వ్యక్తమౌతుంది. ఆ ప్రశ్నలివి :

ఉత్తమ సోవియటు పౌరున కుండవలసిన విశుద్ధవర్తనమూ, ఆత్మశక్తీ పెంపొందించుకోవడ మెలాగు ?

క్రమబద్ధంగా పూనుకొన్న పనిని సాంగంగా నెరవేర్చే అలవాటు పిల్లల కలవర్చడ మెలాగు ?

పెద్దలపట్ల భక్తి ప్రపత్తులు కలిగి ఉండేటట్లు వారికి బోధించడ మెలాగు ?

తోటివాళ్ళతో కలవక, ఎప్పుడూ ఏకాంతంగా కూచొనే పిల్లలకు - ప్రజల నర్థం చేసుకొని, వాళ్ళతో కలిసి మెలిసి ఉండడం బోధించడ మెలాగు ?

అల్లరితనమూ, పోకిరీతనమూ పోగొట్టడ మెలాగు ?

* * *

ఇహ మేము- అంటే సోవియటు సమాజంలోని తల్లిదండ్రులం - మా పిల్లలెలాంటి వ్యక్తులు కావాలని వాంఛిస్తాం ? అనేది మరొక ప్రశ్న.

"లెనిన్‌వలె, యుద్ధమంటే భయపడక, భయోద్రేకాలకు లోనుగాక, గడ్డుసమస్యల్ని పరిష్కరించడంలో ప్రజ్ఞాప్రాభవాలు కలిగి, ఋజువర్తనుడై, ప్రజల పట్ల ప్రేమాభిమానాలు కలవాడైఉండాలి" — ఇదీ, 1937 డిసెంబర్ 11 న, తన నియోజకవర్గాలలో ఉపన్యసిస్తూ ఆనర్శ సోవియట్ పౌరుని గురించి స్టాలిన్ చేసినఅభివర్ణన. మాబిడ్డలు కూడా యిలాంటి వాళ్లేకావాలని మేముకోరుతాం.

బిడ్డల్ని పెంచాలంటే, ఎంతో శ్రద్ధ, ఓర్పు, ప్రేమ కావాలని మా సమాజంలో ప్రతి తల్లికీ బాగా తెలుసు. కాని అప్రేమ, వివేకంతో కూడుకొన్న ప్రేమ ; తనబిడ్డ మంచిగుణాలనే గాక, చెడుగుణాలను సైతం గుర్తించగలిగిన ప్రేమ.

ఇక, మాదృష్టిలో ఆత్మశక్తి పెంపొందించుకోవడమంటే — అనుకూల ప్రతికూల శక్తులను చక్కగా విమర్శించి- కష్టాలనుండితరించే సాధనం కనిపెట్టగలిగే ఒక వ్యక్తి తనఆత్మశక్తిని ఒకానొక ప్రయోజన కరమైన లక్ష్యాభిముఖంచేయడమే. అయితే, యిలాంటి ఆత్మశక్తి — తనకుగానీ సంఘానికిగానీ ఏవిధంగా ఉపకరించకపోయినా- తన మనోవృత్తులను మార్చుకోలేని వ్యక్తుల మొండితనానికీ చాలా భేదంఉంది. ఈ రెండవరకం వ్యక్తుల మూర్ఖత్వంవలన సమాజజీవితానికే ముప్పువాటిల్లగల ప్రమాదంఉంది.

అందువలననే, సోవియట్ సమాజంలో, యిటువంటి స్వార్థపరులకు కించిత్తయినా ప్రోద్బలం చిక్కదు; పరిపూర్ణమైన సమాజ జీవితంలో వారికితావులేదు. కాబట్టి, మేము మాపిల్లలలో ఈ అవగుణాలుమొలకెత్తకుండా చేయడానికే యత్నిస్తాము.

* * *

సాధారణంగా పిల్లలు పసితనంనుంచీ ఆహారం, విశ్రాంతి మొదలైన విషయాల్లో కొన్నిప్రత్యేకాభిరుచులు కల్గి వుంటారు. ఈఅభిరుచులను మనం మన్నించకపోతే, చివరకు పిల్లలు అలజడిపడి దుర్బలులై పోతారు. అయితే ఒక్కొక్కప్పుడు పిల్లలు మొండితనపు కోరికలుకూడా కోరవచ్చు. కాని వీటినిగనుక మన్నిస్తే పెద్దవాళ్ళయేసరికి - స్వార్థంమాత్రమే చూసుకొనే మూర్ఖులై పోతారు. అందుచేతనే మేము మొదట్నుంచీ పిల్లల అభిరుచులను మన్నిస్తాం. కాని వాటిలో, అయోగ్యమైన అభిరుచులను సరిదిద్దడానికి యత్నిస్తాం.

అంతేగాక, పసితనంనుంచీ పిల్లలదైనందిన జీవితాన్ని క్రమబద్ధంచేయడంకూడా చాలా ప్రాముఖ్యమైనదని మేము విశ్వసిస్తాం. క్రమబద్ధంకాని జీవితమంతటి అనర్థకం మరొకటుండదు. ఇటువంటి జీవితంలో - ఎప్పుడు చదువుకోవాలో, ఎప్పుడు ఆడుకోవాలో, ఏమీ తెలియని అజ్ఞానులైపోతారు పిల్లలు.

ఇక - విశ్రాంతినిగురించి : మాదృష్టిలో ఇది చాలాముఖ్యమైన విషయం. పిల్లల్ని కేవలం వాళ్ళయిష్టంవచ్చినట్లు తిరగనీయడంగానీ, మరీబందిఖానాలో పెట్టడంగానీ మావద్ధతి కాదు. అసలు తల్లిదండ్రులకూ, పిల్లలకూ మధ్య పరస్పరవిశ్వాసం ఏర్పడాలి ముందు. తల్లిదండ్రులు తనను ప్రేమిస్తున్నారనీ, తమ క్షేమమే వాళ్ళు ఎప్పుడూ కోరతారనీ, ఒక నమ్మకం పిల్లవాడి కేర్పడితే - అప్పుడే పిల్లవాడుకూడా తల్లిదండ్రులపట్ల వినయవిధేయతలు చూపగలుగుతాడు.

సామెత ఉండనే ఉంది :—"ఆరునెల్ల సహవాసంతో అటు వాడిటు అవుతాడు"— అని. అందుచేతనే మేము మాపిల్లల సహవాసగాళ్ళను గురించి చాలాజాగ్రత్త తీసుకుంటాము. అయితే, కేవలం ఇంట్లోనుంచి గడప దాటనీయకుండా పెంచడంకూడా మంచిది కాదని మాకుతెలుసు. అలా చేసేట్లయితే, పిల్లలు ఏకాంతవాసాని కలవాటుపడి, స్వార్థచింత హెచ్చి, అభరుకు తల్లిదండ్రుల ప్రమేయంకూడా లేకుండాపోతారు.



అయితే, ఆదర్శ కుటుంబాన్ని గురించి మీఅభిప్రాయ మేమిటని మీరు ప్రశ్నించవచ్చు.

స్నేహ సౌహార్దాలతో, పరస్పరాభ్యుద యాన్ని కాంక్షిస్తూ - ప్రతివ్యక్తీ సమిష్టి శ్రేయస్సే లక్ష్యంగా పెట్టుకొని - కష్టపడి పని చేసుకొనే జన సముదాయమే కుటుంబం-అని మా నిర్వచనం. కుటుంబంలో ఎప్పుడూ పర స్పర సాహాయంతో కూడుకొన్న చక్కని వాతావరణం వుండాలి. పిల్లల యెదుట పోట్లాడుకోవడం గానీ-తల్లి దండ్రులు ఇద్దరూ పోట్లాడుకొని పిల్లల్ని ఏదోఒక పక్షంవైపు మొగ్గేటట్లు చేయడంగానీ - ఇలాంటివేవీ లేని ప్రశాంత వాతావరణం సృష్టించాలి. పిల్ల లెప్పుడూ తల్లిదండ్రులను సమానంగా ప్రేమిం చాలి.

పోకిరీ పిల్లల విషయంలో తల్లిదండ్రు లెలా ప్రవర్తించాలి అన్నది మరొకప్రశ్న.

ఈ విషయంలో నేనొకటే చెప్పదలచు కొన్నాను. పిల్లలను తిట్టీ కొట్టీ సరిదిద్దాలని

పెంపకం

ప్రయత్నిస్తే - వాళ్ళు (సమక్షనో, పరోక్షనో) తిరగబడే స్థితికి రాకమానరు. అందువలన పిల్లలు పోకిరీపనులు చేసినప్పుడు గట్టిగా మంద లించాలి - కాని అందులో కర్కశత్వం పనికి రాదు, ఇలాంటి సందర్భాల్లో - తల్లి దండ్రులు ఆత్మ విమర్శనకూడా చేసుకోవడం చాలా అవ సరం. ఒక నిమిషంలో పిల్లల్ని ఆకాశమంటా పొగడి - మరు నిమిషంలోనే వాళ్ళను చెడ దిట్టడం - ఇలాంటివి తామేమైనా చేస్తున్నారా? అతిగా పొగడడం వలన - పిల్లలు గర్విష్ఠులై పోతారు. కాని - పాఠాలు చక్కగా చదివినపుడూ, మంచి పనులు చేసినపుడూ తగుమాత్రంగా వాళ్ళను పొగిడి, ప్రోత్సహించ డముకూడా అత్యవసరం. అయితే, యీ సంద ర్భాల్లో - ఇంకా ఏమేమి చెయ్యాలోకూడా సూచించాలి.

* * *

పిల్లలెప్పుడైనా తప్పులుచేస్తే, తల్లి దండ్రులు కేవలం ఉగ్రులై పోకూడదు. ఎంత పోకిరీవాళ్ళయినా, వాళ్ళ మంచిగుణాలు కూడా గుర్తుంచుకోవడం శ్రేయస్కరం.

(మిగతా 12 వ పేజీలో)

చిలుకపలుకులు

శ్రీ తెన్నేటి సూరి

★

"బంగారు పంజరపు,
పంచవన్నెల చిలుక,
పంచదారలు మెక్కి
బలసియున్నా చిలుక,
అగ్రహారపు చిలుక,
అందెల్ల రాచిలుక,
పలు కడుగుతా తెలుపవే!
— రాచిలుక,
పలుకు నేర్చావంటలే!

సోమారి పోతుల్లు
షోకు పోతున్నారు,
కష్టపడి పండించు
కాపు పస్తున్నాడు,
కారణం బేమందువే?
— రాచిలుక
పండితుడ వన్నారులే!"

"కెక్కె-కెక్కిరె-కెక్కిరే!
— కెక్కిరె!
కర్మపాకం - కెక్కిరే!

"కూలిజేసేతల్లి
కూటికంబలిలేదు,
రాణివాసంజూడు,
లంజవీధులజూడు,
కారణంబేమందు వే?
— రాచిలుక
కీలకం యోచించవే

అన్నమరుగని పేగు
ఆవలిస్తున్నాదె,
ఆకలేసే పేగు
అటమటిస్తున్నాది,
కారణంబేమందువే?
— శాస్త్రిలు,
పారజదివావంటలే!

కుళ్ళుమాటలు చెప్పి,
కులతత్వములు రేపి
బీదబిక్కి నెల్ల
పీకెల్లు గోశారు.

కులముద్ధరించారుటే?
—రక్కసుల,
బురఖాల మార్పేమిటే....కు-

దొంగవర్తకులెల్ల
పొంగిపడి పోతుంటె,
కంట్రోళ్ళు వద్దంటు
గంతులేస్తున్నారు,
కారణం బేమందువే?
—రాచిలుక,
పాడుమాటలు మానవే!

ప్రజలు కన్నములేక
ప్రాణాలు రాల్చేరు,
తిండిదొంగల మేడ
కొండపైకే లేచె,
కారణంబేమందువే?
— శాస్త్రిలు
పారజదివావంటలే.

తిండిలేకే మనము
దిగులు దిగులౌతుంటె,
అన్నదమ్ములమధ్య
అగ్నుల్లురేపేరు,
కారణంబేమందువే?
— రాచిలుక,
పాండిత్యమొలికించవే.

పసికందులాకటికి
ప్రాణాలు వీడంగ,
కన్నతల్లీ పేగు
కత్తికోతౌతోంది
కనికరము లేదేమిటే?
— సంపదలు
కట్టుకొని పొయ్యేరుటే?

కరువు రాక్షసి మనల
కబళించివేస్తుంటె,
పదవుల్ల కోసమీ
ప్రాకులాట లిదేమి?

కారణం బేమందువే?
— రాచిలుక
కన్నుమూతలు వీడవే.
"కెక్కె-కెక్కిరె-కెక్కిరే!
— కెక్కిరే!
కర్మపాకం-కెక్కిరే!"

"బంగారు పంజరపు
పంచవన్నెల చిలుక,
పంచదారలు మెక్కి
బలసియున్నా చిలుక.
పలుకుల్లు బాగాయెలే!
— బహుదొడ్డ
పండితుడవైనావులే!

నాచేతిలో చూడు
నక్కి చూస్తున్నాది,
"మ్యావు"మంటూ దొడ్డ
మాటనేర్చిన పిల్లి,
గూటిలో వదిలేనులే
— దానితో
మాటలాడుదు గానిలే.

"కెక్కె, కెక్కిరె, కెక్కిరే!
కెక్కిరే!
కెక్కె, కెక్కిరె, కెక్కిరే!"

హడులుతున్నా వేమిటే!!
—రాచిలుక
కర్మపాకం కాదుటే!!!

ఆకలంటే ఏమిటే?
—రాచిలుక
అపమృత్యు లింకేమిటే?

వేవేలబీదల్లు,
వీధిలోచస్తుంటె,
వెర్రివేదాన్తాలు
వెకిలిరాద్ధాంతాలు
ప్రజలకష్టా లేమిటే?
— తెలుసుకొని
పరువుగా పలుకాడవే,

ఉహోరా

భారత ప్రధానామాత్యా!

తమరు భారత ప్రధానిస్థానం స్వీకరించిన పిమ్మట ప్రథమసారిగా మార్చి 14 న ఆంధ్ర దేశంలో కాలిడినారు. మీయీరాక ఆంధ్ర ప్రజలమైన మమ్ము ఉత్సాహంలను జేసింది. ప్రధాని మా రాష్ట్రానికి వచ్చినప్పుడు మమ్మెదుర్కొన్న ఆంధ్రరాష్ట్ర సమస్య-నైజాం పోలీసులు రజ్వీ గూండాలు మాభూమిపై చేస్తున్నదాడులు-తద్వారా మేము అనుభవిస్తున్న కష్టనష్టాలను మీకు విన్నవించుకొని ఆంధ్రప్రజల ఆస్తిపాస్తుల రక్షణకు పూనుకొమ్మని ప్రధానియైన మీకు విజ్ఞప్తిచేయ నిర్ణయించుకొన్నాం.

తమరు విశాఖపట్నం జేరిన నిముషమందు మీకు సమర్పింపబడ్డ ప్రతి సన్మానపత్రము లోను ప్రతి ఆంధ్రుని నేడు కల్లోల పరుస్తున్న పై ప్రధాన సమస్యలు మీ దృష్టికి తేబడ్డాయి. ఆంధ్ర ప్రజలు బాధిస్తున్న యీ సమస్యలను పరిష్కరించి ఆంధ్ర ప్రజల అభీష్టాన్ని నెరవేర్చమని విజ్ఞప్తులు జేసుకొన్నాం. మా యీ సన్మానపత్రాలకు తమరిచ్చినసమాధానమేమిటి? మా సమస్యలను మీరెంతవరకు సానుభూతితో ఆలకించారు? మీ సమాధానాలు మమ్మెంతవరకు సంతృప్తి పర్చినవి? ఈ విషయాలను యీ లేఖలో మీకు స్పష్టం జేయటం మా కర్తవ్యమని తలుస్తా.

ఆంధ్రరాష్ట్రం

కేంద్ర ప్రభుత్వాన్ని సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికిపూనుకొమ్మనిమీరుకేంద్ర ప్రభుత్వ యంత్రానికి నాయకత్వం వహించినపుడే మీకు విజ్ఞప్తి జేశాం. దానికి సమాధానంగా "ఆంధ్ర రాష్ట్ర నిర్మాణంతప్పకజరుగుతుంది."అని మీరు సమాధానమిచ్చారు. పండిట్ జీ! ఆంధ్ర ప్రజలమైన మేము ప్రత్యేక రాష్ట్రాన్ని ఏదో ఒక రోజున మా స్వశక్తితో సాధించుకోగలమని మాకుసంపూర్ణవిశ్వాసముంది. ఈ విశ్వాసంతోనే 30 సంవత్సరములనుండి ఎన్ని అడ్డంకులు వచ్చినా, ఎందరునాయకులు మా రాష్ట్ర వాంఛపై చన్నీళ్ళుచల్లుటకు ప్రయత్నించినా ఆంధ్ర రాష్ట్ర ఆందోళన రోజు రోజుకూ ముందుకు సాగిపోతూనే వున్నది. నేటిసమస్యల్లా ఎంత త్వరగా యీ రాష్ట్రాన్ని నిర్మించడమనేదే. ఈ ప్రశ్నకు మీనుండి మేమాశించిన సమాధానం రాలేదని స్పష్టపర్చుటకు విచారిస్తున్నాం.


ఆంధ్ర ప్రజల ఆశయసిద్ధి ఎప్పుడు జరుగునది తమరు నిర్ణయించి చెప్పలేదు. పైగా ప్రత్యేక రాష్ట్రాన్ని కోరి మేంఆందోళనచేయటం "రాష్ట్ర దురభిమానమ" ని జాతీయ, అంతర్జాతీయ రంగాలలోని శరవేగ పరిస్థితులను గుర్తించడం లేదని" "యావద్భారత దృక్పథమునుండి యీ సమస్యను ఆలోచించుట లేదని"-మరి యేమేమోయని మమ్ము నిందించారు. ఆంధ్ర ప్రజల జీవితాలను అభివృద్ధి చేసుకొనుటకు ప్రత్యేక రాష్ట్రాన్నిగోరే మాకు పై పదాలు ఎలా అన్వయిస్తాయో అర్థమవ లేదుగాని, మీకోటి అగ్రనాయకులు-మాటలలో "ఆంధ్రరాష్ట్ర నిర్మాణం తథ్యం"అన్నా, చేతలలో యిందుకు మీరు సంసిద్ధులుగా లేరని మా రాష్ట్ర వాంఛ యెడ మీరు ప్రయోగించిన మచ్చుతునకలు స్పష్టపర్చుతున్నాయి.

"ఈక్షణంలోనే"

ఇప్పుడే-ఈక్షణంలోనే మీరు ఆంధ్ర రాష్ట్రం కావాలని కోరితే, అలా ఎందుకు అడుగుతున్నారో నాకు అర్థంకావటంలేదు." అని తమరుసెలవిచ్చారు. తమరువెనుక సామ్రాజ్య వాదులనుండి భారతదేశానికి తక్షణం స్వాతంత్ర్యంకావాలని కోరినప్పుడు పై ప్రశ్నే సామ్రాజ్యవాదులు మీకు వేశారు. దానికిమీరేం సమాధానం జెప్పారు. భారతీయునిగా యుండి, వారిదాస్యాన్ని అనుభవించి జూడమన్నారు. ఈ జవాబు జెప్పిన పండిట్ నెహ్రూయే నేడు మారాష్ట్రవాంఛయెడ యీ ప్రశ్న ఎలా వేయగల్గాడాయనిమాకు ఆశ్చర్యంగాయుంది. ఆంధ్ర ప్రజలకు ప్రత్యేక రాష్ట్రంలేక పోవుటచే అనుభవిస్తున్న అనర్థకాలను మీరు ఒక్కరోజు రుచి జూస్తే యీప్రశ్నవేయ మీరు సాహసించరని మా విశ్వాసం. (నేడు మా తెలుగు బిడ్డలకు విద్యాలయములు లేక, చదువుకొన్న నలుగురికీ వుద్యోగాలులేక ఆంధ్రులం మేమనుభవించే బీదతనం మీకర్థ మవనప్పుడు మారాష్ట్ర వాంఛను మీరు అర్థంజేసుకొనవకపోవచ్చు.) స్వరాష్ట్రం లేకపోవుటచేత వచ్చినఅనర్థాలను నిత్యం రుచిజూచే ఆంధ్రులం మీజవాబుతో ఎలా సంతృప్తి బడగలం పండిట్ జీ!

స్థానిక సమస్య

పండిట్ జీ, "మీవిశాఖపట్టణ ఉపన్యాసం లోనే "మనమందరం మహాకల్లోల పరిస్థితిలో చిక్కుకొని యున్నసంగతి జ్ఞాపకముంచుకోవాలి. ఎల్లప్పుడు మిమ్ముగురించి, మీస్థానిక సమస్యలనుగురించి ఆలోచిస్తుండాలని మీఅభిప్రాయమా?" అని సత్వరం రాష్ట్రాన్నిఏర్పరచమన్న ఆంధ్రులను ప్రశ్నించారు. మీనోటినుండి వచ్చిన యీప్రశ్నయే ఆంధ్రరాష్ట్రంయెడ కేంద్ర ప్రభుత్వ నాయకులైన మీరు ఎంతచిన్నజూపు చూస్తున్నది స్పష్టపర్చుతుంది. ప్రధానామాత్యా! మారాష్ట్ర సమస్య "స్థానికసమస్య"గాదు! ఇది భాషాప్రయుక్తరాష్ట్రాలు లేక బాధ అనుభవిస్తున్న ప్రతిభారతీయుని సమస్య. మావలెనేప్రత్యేక రాష్ట్రాన్నికోరి ఆందోళనజేస్తున్న తమిళ, మళయాళీ, కన్నడ, మహారాష్ట్ర ప్రజల సమిష్టి సమస్యయిది. మా రాష్ట్రసమస్య అంత స్థానిక సమస్య అయిన మాలో మేమే నిర్ణయించుకొనగలం, మా ప్రజాబలంతో ఇప్పుడు ప్రభుత్వాన్ని లొంగదీయగలం. కేంద్ర నాయ



కులను, కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించ వలసిన పని మాకు లేదని మనవి జేస్తున్నాం.

"ఎల్లప్పుడు మిమ్ముగురించి - మీ స్థానిక సమస్యలనుగురించి నేను ఆలోచిస్తుండాలని మీ అభిప్రాయమా ?" అని ప్రశ్నించారు. (మీ ప్రశ్నకు అవునని అది మీ బాధ్యతయని సమాధానంజెప్ప సాహసిస్తున్నాం.) ప్రజా అవసరాలనుగూర్చి ఆలోచించని నాయకులు. ప్రజాభీష్టాన్ని నెరవేర్చని ప్రభుత్వం ఎలా ప్రజాప్రభుత్వం కాగలదు నెహ్రూజీ ! (అన్ని రాష్ట్రప్రజల స్థానిక సమస్యలేగా మీ కేంద్ర సమస్యలూనూ ! ఇంతకుమించి మీరెలా "సమస్యలను" చిత్రించగలరు ప్రధానామాత్యా!)

రాష్ట్ర దురభిమానం

"ఆంధ్రులు సంకుచిత స్వరాష్ట్రీయ దురభిమానాలకు గురిగారాదనివిజ్ఞప్తిజేస్తున్నాను. మత ద్వేషం ఎంతటిప్రమాదకరమైనదో అదేవిధంగా కొంతవరకు స్వరాష్ట్రాభిమానంగూడ" అని తమరు ఆంధ్రులను తమ స్వరాష్ట్రాన్నిగూర్చివిరంతరం ఆందోళన జేయుచున్నారనివిందించారు. దేశంలోకెల్ల అతి బాధ్యతాయుతస్థానంలో యున్న తమనుండి అంధ్రులమైన మా పై యీ నింద మోపబడం మాకు దురూహ్యంగా వుంది.

తమ శిష్యవర్యులయిన తమిళ, ఆంధ్ర కాంగ్రెసునాయకులు మద్రాసు పట్టణంపై ఆంధ్ర, తమిళ ప్రజలమధ్య కీచులాటలు లేవదీయ ప్రయత్నిస్తే, ఆంధ్ర ప్రజలం యీ పద్ధతిని నిరసించాం. మాదిగాని భూమిని ఒక అంగుళం కోరమని ఆంధ్రులం పదే పదే స్పష్టపర్చాం. ఇది దురభిమానమా జవహర్‌లాల్‌జీ ? ముక్కోటి అంధ్రులం విజ్ఞానంతో విలసిల్లాలని, అందుకు స్వరాష్ట్రం నిర్మించుకొని పాటుబడాలని అంధ్రులం కలలు గంటున్నాం. ఈ మా ఊహలు దురభిమానమా పండిట్‌జీ ! స్వరాష్ట్రాన్ని ఏర్పరచుకొని మా ప్రజల జీవితాలను గుజరాతీ, మార్వాడీ పెట్టుబడిదారులు తమ గుప్పెట్లో పెట్టుకొనకుండా, మా దేశంలోని ప్రజాకంటకమైన జమీందారీలను రద్దుచేసి, దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిజేసి నూతన ఆంధ్రదేశాన్ని నిర్మించుకోవాలని ఉవ్విళ్ళూరుతున్నాం. ఇది రాష్ట్రీయ దురభిమానమా ప్రధానామాత్యా !

తమయొక్క యీ వాక్యాలు మా దురభిమానాన్నిగాక - అధికారంలోనున్న మీబోటి నాయకులు ప్రజాసమస్యలను ఎంత చులకనగా చూచేదీ ప్రజా కోర్కెలను ఎలా తూలనాడేది స్పష్టపర్చుతుంది.

రాజ్యాంగ కమిటీ

మా రాష్ట్ర వాంఛను గూర్చి యిన్ని పేర్లు పెట్టి చివరకు మమ్ములను జోకొట్టుటకు ఒక ముక్క సెలవిచ్చారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన స్థూల సమస్యలను పరిశీలించడానికి వచ్చేనెలలో రాజ్యాంగపరిషత్తు ఒక విచారణ సంఘాన్ని నియమించ నున్నది. ఆ సంఘ నివేదికపై సరిహద్దు నిర్ణాయక సంఘ నిర్మాణం ఆధారపడి యుంటుంది." అని సెలవిచ్చారు. సంవత్సరమున్నర నుండి మీ ప్రభుత్వముచే నియమింపబడ్డ కమిటీల కార్యకలాపాలను పరిశీలించుతున్న ఆంధ్ర ప్రజలకు యీ కమిటీలపైన నమ్మకం లేదు పండిట్‌జీ ! గ్రాండ్ ట్రంక్ ఎక్సుప్రెస్ ఎందుకు ఆలస్యంగా నడుస్తుందంటే ఒక కమిటీనివేసి 6 నెలలు 'విచారించి' ఆ ఆలస్యాన్ని సర్దుబాటు చేయలేని మన కేంద్ర ప్రభుత్వం తమకు పరిష్కరించుటకు యిష్టంలేని మా రాష్ట్ర సమస్యను యీ కమిటీల పేరుతో ఎన్ని శతాబ్దాలు వాయిదాలు వేయగలదో ఆంధ్ర ప్రజలం బాగా ఊహించగలం అమాత్యా !

మీ యిష్టమైనప్పుడు 22 రోజులలో భారత దేశాన్నే రెండుగా చీల్చారు. రెండు ప్రత్యేక రాజ్యాలను నిర్మించారు. ఇండియన్ యూనియన్‌లో అన్ని విధాల కలసియుండే ఒక రాష్ట్రాన్ని నిర్మించుటకు పై లెక్కలనుబట్టిఎంత కాలం అవసరం జవహర్‌జీ ! అసలు సమస్యల్లా ప్రస్తుతానికి ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పరచుటకు కేంద్ర ప్రభుత్వ నాయకులయిన మీరు సుముఖులుగారు. అందుచేత యీవిషయాన్ని పంచదారపూతతో విషాన్ని మింగించినట్లు-కమిటీల పేరుతో మమ్ము సంతృప్తి పర్చ చూస్తున్నారు. (ఉన్న విషయం నిక్కచ్చిగా చెప్పితే ఆంధ్రులం అధమం మీసాహసాన్ని అర్థంజేసుకోగలం. తీపిమాటలు, చేదును పుట్టించే పనులు మీబోటి వారికి తగునా పండిట్‌జీ !)


సరిహద్దు సంఘటనలు

మారాష్ట్రవిషయంలో ఇప్పటికే మిమ్ము విసిగించియుంటాము. రెండవ విషయమైన సరిహద్దుదాడుల గూర్చి విన్నవిస్తాం. 80 లక్షలమంది మాఆంధ్రసోదరులు నేడు ఫాసిస్టు నిజాంక్రింద మహాబాధ లనుభవిస్తున్నారు. వారు ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీల నాయకత్వాన నైజాంసైన్యాన్ని ఎదిర్చి పోరాడుతున్నారు. తెలంగాణా భూమిని నిజాం కిరాతకునినుండి గెరిల్లాయోధులు విముక్తి జేస్తున్నారు.

(మాతెలుగు గెరిల్లాయోధులు నైజాంపై గొట్టే ప్రతిదెబ్బ మమ్ము ఉత్సాహవంతులను జేస్తున్నాయి. నిజాంకు స్వస్తిజెప్పి 3 కోట్ల మంది తెలుగుబిడ్డలం కలిసియుండే రోజులు సమీపించాయని మా యీ తెలంగాణావీరుల విప్లవపోరాటం మాకు తెలియజెప్పుతోంది)

యూనియన్ సరిహద్దుల అవతలజరిగే యీ మాతెలుగుప్రజల పోరాటానికి మాచేత

(మిగతా 2 వ పేజీలో)



చిత్రకారుడు : వి. సూరన్న

(హాంకాంగ్ లేఖనుండి)

[చైనాలో జంగుప్రభుత్వభవన పునాదులు కదులుతున్నాయి. ఈనిరంకుశ ప్రభుత్వము నామరూపాలులేకుండా నాశనమయ్యే శుభ సమయం వచ్చింది. "వినాశకాలే విపరీతబుద్ధిః" అన్నలోకోక్తి రుజువవుతూంది.]

"షాంఘైవిద్యార్థులపై సాగిన దౌర్జన్య కాండను హృదయభారంతో మీ సహాయసాను

నే కళ్లారా

భూతు లన్నివిధాలా ఆకాంక్షిస్తూనేయీవుత్తరం వ్రాస్తున్నాను. వందలకొలది విద్యార్థులు అరెస్టయ్యారు. 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. చిత్రవధకు గురియై ఒకవిద్యార్థి అమరుడయ్యాడు. ప్రత్యేక మిలిటరీకోర్టులలో విచారణతంతు జరిగి 26 గురు విద్యార్థులపై ఘోర కిరాతకచర్యలు జరపబడ్డాయి. "కమ్యూనిస్టుల" ని, 'విదేశప్రభుత్వ ఏజంటు' లని పేరుపెట్టి ఈముష్కరచర్యలుసాగుతున్నాయి. ఇది చైనాలో అభివృద్ధికాముకులపై, ప్రజాస్వామికశక్తులపైన సాగిన 'వేట' యొక్క వికృతరూపం.

"అది జనవరి 20 నాటి ఘటన. విద్యార్థులు కోరిందల్లా ప్రజాస్వామికాన్నీ, తమ కౌన్సిలర్లను తామే ఎన్నుకోవాలనీ, నామినేటు చేయకూడదనీ అనటం-ఇదే విద్యార్థులుచేసిన మహాపరాధం. కాని నాంకింగు ప్రభుత్వానికి ఇది రుచించలేదు. ఎన్నుకోబడిన ప్రతినిధులను తొలగించింది. విద్యాశాఖామంత్రికిఈవిషయముపై తమ అసమ్మతిని తెలియచేయుటకు విద్యార్థులు నాంకింగుకు బయలుదేరారు. వెళ్ళే వారికి వీడ్కోలు ఇవ్వటానికి 5 వేల మంది సమావేశమయ్యారు. ఈ నిర్ణయాన్నిగూర్చి మున్సిపల్ అధికార్లకు, పోలీస్‌శాఖ అధికార్లకు, విద్యాలయాధికార్లకు ముందుగానే తెలియజేయబడింది. ప్రభుత్వముయొక్క నిర్ణయాన్ని పునరాలోచించాలని కోరాము. కాని చెవిటివానిముందు శంఖం ఏమిపనిచేస్తుంది?

అప్పుడే 5 వేలమంది విద్యార్థులు సమావేశమయ్యారు. ఆఖరుక్షణములోకందిరీగల్లాగా మూగింది సాయుధ పోలీసు బలగం. 11గంటల వేళ "మహానుభావుడు" మేయరు "ప్రత్యక్ష"మయ్యాడు. విద్యార్థుల నాంకింగు ప్రయాణాన్ని ఆపుచేయాలని తాపత్రయ పడ్డాడు. విద్యార్థులు డిమాండు చేశారు పోలీసులను వెనక్కు మరలించమని. చట్టరీత్యా 16 వ అంశము ప్రకారము తమకు నాంకింగుకు వెళ్ళే అధికారము వుందని విద్యార్థులు తెలియజేశారు. మేయరు కుంటిసాకులు వల్లించాడు. మేయరుతో శుష్కవాదోపవాదాలు చేయ నిరాకరించారు విద్యార్థులు. కిరాతకులు విద్యార్థులపై విరుచుకు పడ్డారు. చంగ్-యు-మింగు అనే విద్యార్థి పోలీసు ఇనుపపాదాలక్రింద నలిగి పోయాడు. రక్తం వరదలై పారింది. శివాలెత్తిన పోలీసు మూకలు బానర్లను చించి పారేశాయి.

ఇప్పుడు మేయరు "మధ్యవర్తి" రూపం ధరించాడు. ఎట్లా లేదన్నా మేయరుకదా అని విద్యార్థులు అతనిలో విశ్వాసముంచారు. ఒడంబడిక కుదిరింది. తాత్కాలికంగా విద్యార్థుల తరపున 3 గ్గురు ప్రతినిధులు, విద్యాలయాధికార్ల తరపున మేయరుతో సహా ముగ్గురు ప్రతినిధులు, ఈ వివాద పరిష్కారానికి నియ

చాంగ్ లి యో

మింపబడ్డారు. 2-30గంటలలోసంయుక్తకమిటీ నిర్ణయాలు ప్రకటించాల్సిందిగా నిర్ణయించబడింది. 3 గంటలు అయింది. కాని విద్యాలయాధికార్ల తరపున ప్రతినిధుల పత్తా మచ్చుకైనా కానరావడం లేదు. "చెరువెండితే చేపలు బయట పడ్డట్టు" మేయరు మధ్యవర్తిత్వ బండారము బయటపడింది. ఇదిచూసి విద్యార్థులు తమ గత నిర్ణయానికి కట్టుబడి నాంకింగు వెళ్ళ నిర్ణయించారు.

ముష్కర పోలీసులు ఇక దౌర్జన్యాలకు పూనుకొన్నారు. కత్తులు, కటార్లు ఝళిపిస్తూ మృగాల్లాగ విరచుకు పడ్డారు. ఈ దృశ్యాన్ని ఫొటోతీసినందుకు ఒక విద్యార్థిని అరెస్టు చేశారు. నలుగురు విద్యార్థులను చచ్చిన జంతువులను ఈడ్చినట్లు ఈడ్చారు. వెంటనే వేలకొలది విద్యార్థి కంఠాలు గర్జించాయి. "మా సోదరులను ముట్టకండి! అరెస్టు అయిన విద్యార్థులను విడుదల చేయండి" అని డిమాండు చేశారు విద్యార్థులు. ఒక్క విద్యార్థినీ అరెస్టు చేయలేదని బుకాయించాడు మేయరు. పోలీసులు తమ కిరాతక చర్యల శృతి పెంచారు. ప్రజలు రెచ్చిపోయారు. రాళ్ళ జల్లును కురిపించారు. అసలే కోతి, పైగా తేలుకుట్టింది. రాక్షసత్వం, అమానుషత్వం విజృంభించాయి. సాయుధులయిన పోలీసులు నిరాయుధులయిన విద్యార్థులను చిత్రవధ చేశారు. రక్తం ఏరులై పారింది. అనేక మందికి తీవ్రమయిన గాయాలు తగిలాయి. చాలామంది ప్రమాదావస్థకు లోనయ్యారు. ఒకవిద్యార్థిని మొఖం, కణతలూ చీరుకు పోయాయి. పెదవులు పేగుల్లాగా వ్రేలాడుతున్నాయి. శాంతియుత విద్యార్థులపై ఈ దౌర్జన్యము, రాక్షసత్వము ఎందుకు జరగాల్సి వచ్చింది?

"తెల్లవారింది. విన్నటిఘటననుపత్రికలుఏమీ కూడా ప్రతిబింబింపలేదు. పైగా మేయరును విద్యార్థులు కొట్ట ప్రయత్నించారని నేరం ఆరోపింపబడింది. ఎంత హాస్యాస్పదం? వందలాది సాయుధపోలీసుల ఉక్కుచక్రంలో రక్షణను అనుభవించుతున్న మేయరుని, "గొంతు పిసికి బుర్రమీద బాదారు" అని సిగ్గు లేకుండా పత్రికలు ఎలా వ్రాయ గలిగాయి? ఇది అంతా మోసం, కుట్ర. కావలసినన్ని సాదృశ్యములు చూపించగలము."

ఈ హింసాకాండ సాగిన తదుపరి విద్యార్థులు ఒకచోట సమావేశమయ్యారు. విద్యార్థుల హృదయాలలో కోపాగ్ని రగుల్తోంది. విషాదం పొంగుతోంది. గాయపడిన విద్యార్థులకు వైద్యవసతి కల్పించాలి. అరెస్టు అయిన విద్యార్థులను వదలాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

మేయరు, "పోలీసు చర్యలమాట ఎత్తకుండా బేషరతుగా కాలేజీకి వెళ్లాలనీ, లేకపోతే విద్యార్థులపై కేసు బనాయిస్తాననీ

చూచాను!

అన్నాడు." "డిటైన్ చేయబడ్డ విద్యార్థులను అరగంట లోపలనే సమాధానం యివ్వాలని" అడిగాడు. "ఏమిటి సమాధానము?" మమ్మలను చావబాదిన రక్త పిపాసువులకు దాహం తీరలేదా? బయట సమావేశము అవుతున్న విద్యార్థులను చుట్టుముట్టారు పోలీసులు. హంగామా చేశారు. అరెస్టులు చేశారు. నిర్దాక్షిణ్యంగా చావబాదారు. జుట్టు పట్టుకుని అడ

మచ్చు తునకలు ★ ★ చిచ్చు రవ్వలు!

"ప్రపంచ యువజన ఫెడరేషన్, ప్రపంచ విద్యార్థి సమితి పెత్తందార్లూ, ఆగ్నేయాసియా యువజన మహాసభకు ఆహ్వానించిందీ, సంబంధాలు పెట్టుకున్నదీ ఒక్క కమ్యూనిస్టు సంస్థలతోనే!... దీనిని ఆగ్నేయాసియా యువజన మహాసభ అనటంకన్నా కొమిన్‌ఫారం (కమ్యూనిస్టు సంస్థల కలయిక) అనటం సరిగ్గా ఉంటుంది"

(మార్చి 6. ఫార్వర్డ్లాకు)

పై 'పరిశోధన' (!!) అరవిందబోసు విద్యార్థికాంగ్రెసు కార్యవర్గసభ్యులు శ్రీ హిరక్ తాలూక్‌దారుగారిది. "రాజకీయ తీర్మానంపై బలాబలాలు చూచుకునే సమయం వచ్చింది. ఫలితంగా మెజారిటీ భారత ప్రతినిధి వర్గం (కమ్యూనిస్టులు కానివారు) బయటకు వచ్చేశారు."

ఈ సుభాషితాలుకూడా పై వ్యాసంలో శ్రీ వారే వ్రాశారు. హిరక్‌తాలూక్‌దారుగారూ! అబద్ధం ఆడినా అతకాలిసుమా! సరిగ్గా ఇవే నిందలు విసిరిన రవీంద్రవర్మకు మీ నాయకుడు అరవిందబోసు చెప్పిన జవాబే, మీకూ, అరవిందబోసుకీకూడా చక్కటి జవాబు:

"సహాయ నిరాకరణాన్ని వివరించి చెప్పు కునేందుకు వర్మగారు వాస్తవిక ఘటనలనే తల్లక్రిందులు చేశారు .... ఇటువంటి నీచమైన ప్రయత్నాలు భారత యువక లోకాన్ని పెడమార్గాలలో పెట్టలేవు. పోరాడే యువకుల ఐక్యతనుచూసి కంగారు పడేవారి ప్రయత్నాలివి"

అరవిందబోస్, సత్యపాల్‌డాంగ్ (సంయుక్త ప్రకటన)

బోసుగారూ, ఆయన అనుచరవర్గం చిన్న విషయం మర్చిపోయారు, వారే చెప్పినట్లు 'నీచమైన ప్రయత్నాలు భారత యువలోకాన్ని పెడమార్గాన పెట్టలేవు'. అవి వర్మగారి ప్రయత్నాలైనా అంతే, బోసుగారివైనా అంతే!

* * *

"ఫెడరేషన్ ఐక్యతానినాదం విద్యార్థి ఉద్యమ పురోభివృద్ధికి గొడ్డలిపెట్టు"

పిల్లలను పడలాగారు. ప్రతి విద్యార్థి నోటి నుండీ ఒకే ఒకమాట "నిరాశ చెందకండి" బాధా భరిత గొంతులు మూల్గాయి. అక్కడ వున్నవారి హృదయాలు కంపించాయి. ఇది షుమారు 4 గంటలపాటు జరిగింది. ఆనాడు షాంగేఅంతా పోలీసురాజ్యం నృత్యంచేసింది. ఏ మారుమూల చూసినా ఉక్కు టోపీలు. విద్యార్థులు బజార్ల వెంట నడవటం మహా కష్టమయింది.

మేమంతా విద్యార్థులమే! ఎందుకీ అమానుషచర్యలు మాపై! మేము నిరాయుధులమే! శాంతియుతంగా నిరసనతెల్పే హక్కు మాకు లేదా? వేలకొలది పోలీసులు, సైనికులు గూఢచారులు, సాయుధశకటాలు, అశ్వారూఢులయిన పోలీసులు - ఎందుకీదలగం అంతా? ప్రజాతంత్రవాదినని చెప్పుకొనే మేయరు ఈసాయుధగూండాలప్రదర్శనచేయుటఎందుకు? మేయరు అదుపాజ్ఞలక్రింద స్కూళ్ళల్లో ప్రవేశించారు. విద్యార్థులపైగా నడిచారు. కత్తులతో పొడిచారు. వారంట్లులేకుండా వందలాది విద్యార్థులను అరెస్టుచేశారు. నిర్దాక్షిణ్యంగా లాఠీచార్జిచేసారు. ఈకిరాతకృత్యాలకు, దౌర్జన్యచర్యలకు, ప్రభుత్వం బాధ్యతవహించాలి. ఈదారుణ దమననీతిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజాస్వామికంకోసం, సంపూర్ణ స్వాతంత్ర్యంకోసం, ప్రాణాలొడ్డి పోరాడే మా చైనాయువలోకం మీనుంచి కాంక్షించేది, ఆశించేది, ఐక్యప్రజాస్వామిక యువజనోద్యమం. అదే అభ్యుదయవిరోధక శక్తులపై గొడ్డలిపెట్టు.

('ఆంధ్ర విద్యార్థి' పత్రికలో ఒక శీర్షిక.)

'ఊరందరిదీ ఒకదారి, ఉలిపికట్టె దొకదారి" అని ఊరికే అన్నారూ మనవాళ్లు! విద్యార్థి శ్రేయస్సు కోరేవారందరికీ ఐక్యత అవసరమైతే, 'ఆంధ్ర విద్యార్థి' 'పురోభివృద్ధికి' గొడ్డలిపెట్టు అయ్యింది. నిజమే! నిజమే! అధోముఖాన పురోగమించే విద్యార్థి విచ్ఛిన్నకుల 'పురోభివృద్ధి'కి ఐక్యతా నినాదం నిజంగా గొడ్డలిపెట్టు లాంటిదే!

* * *

"వెంటనే పేల్చడానికి నావద్ద ఒక్క ఆటంబాంబుకూడా లేనందుకు విచారిస్తున్నాను. ప్రభుత్వము తగినంత సహాయంచేస్తే, ఆటంబాంబు విషయమై, లేదా తత్సందర్భంగా కొంత పని చేయవచ్చును."

(వైస్ ఛాన్సలర్ రామలింగారెడ్డి)

పండిట్ నెహ్రూకిచ్చిన సన్మానపత్రములో సి. ఆర్. రెడ్డిగారి మచ్చుతునకలివి. 'కట్ట మంచి' వారి విజ్ఞానం కట్టలుతెగి ప్రళయం బాంబువైపు ప్రవహిస్తోందెందుకో! ఇక మన వైస్ ఛాన్సలర్ గారికి డాలరు రాజ్యంలోకి వెళ్ళటానికి ప్యాస్‌పోర్టు ఇవ్వవచ్చు!

* * *

"అన్నీ ప్రభుత్వమే చేసిననాడు అది ప్రజాస్వామికం కాక ఏకపక్ష నియంతృత్వమవుతుంది." — జయప్రకాష్.

ఒక మెట్టు ముందుకువెళ్ళి, 'సామ్యవాది' మినూ మసానీ సోవియట్‌లో నియంతృత్వం అని నిండైన గ్రంథం రచించాడు. నత్తగుల్లలన్నీ ఒక్కచోటికి........

"ప్రభుత్వమే అవసరములేని ఉత్తమ సమాజ నిర్మాణమే గాంధీజీ, కారల్ మార్క్సుల సిద్ధాంతం........ఈ క్లిష్టపరిస్థితులలో అరవిందఘోష్, రమణమహర్షి.... నాయకత్వం వహించేందుకు ముందుకురావాలి అది ఎంతయినా అవసరం". (జయప్రకాష్)

మార్క్సు భౌతికవాదం, గాంధీజీ కారుణ్య వాదం పునాదిగా చాలదని కొద్దిరోజులలోనే రమణమహర్షి - అరవిందఘోష్‌ల ఆధ్యాత్మిక వాదం కూడ కలిపి ప్రభుత్వం లేని సమాజ వ్యవస్థకు మూలరాయి అయారు, శంకర,మధ్వ రామానుజుల పిలకలు ముడేసి ఏక హిందు మతానికి సోషలిస్టుపార్టీ కార్యదర్శి పునాది వేస్తారని ఆశించవచ్చా? శివోహం....అహం పరబ్రహ్మోస్మి.

"మచ్చు పెండ్లి" మాయతెర

(9 వ పేజీ తరువాయి)

నైనంత సహాయపడాలని ప్రతిఆంధ్రుడు నేడు ఉబలాట పడుతున్నాడు. మా తెలంగాణా యీబాటను నడవటం మీకు రుచించలేదు. నవాబు సంస్థానంలోని ప్రజాపోరాటపు దెబ్బలతో కాళ్ళబేరానికి లొంగివచ్చే సమయములో కేంద్రప్రభుత్వ నాయకులైన మీరు విజాముతో రాజీపడ్డారు. మా తెలంగాణా వీరుల పోరాటానికి వెన్నుపోటు పొడిచారు. సరిహద్దులలో మీరు పెట్టిన యీ పోలీసులే ప్రజలకు రక్షణ ఇచ్చుటకు బదులు - ప్రజల ఆస్థిపాస్థులనే భక్షణకు ప్రారంభించారు.

ప్రజల ఆస్థియెడ మీ శ్రద్ధ

మీరు నైజాం నవాబుతో ఎప్పుడు రాజీజేసుకొన్నారో అప్పుడే నైజాం ఫాసిస్టు శక్తులు విర్రవిగిశాయి. తెలంగాణాను మీకు కమ్యూనిస్టు భూతంగా చిత్రించుటయేగాక యూనియన్ సరిహద్దుల పైననే దాడులు ప్రారంభించారు యీ రాక్షసులు. మీరు యీ దాడులనుంచి ప్రజలకు ఎట్టిరక్షణా కల్పించలేక పోయినారు. పైపెచ్చు "నైజాం దాడులను ప్రజలు తమంతటతాము ప్రతిఘటించరాదు. (అట్లు ప్రతిఘటించేవారు) వారుమాత్రం హైద్రాబాదు సమస్యను సరాసరి సులభంగా పరిష్కరించడానికి అవాంతరాలుకల్పిస్తున్నారని చెప్పగలను" అని శెలవిచ్చారు. మీ పై వాక్యాలువింటే మా తెలుగు సామెత.- "అమ్మ పెట్టనూ పెట్టదు — అడుక్కు తినా నివ్వదు". గుర్తుకొస్తుంది. నైజాం పోలీసుల దాడులనుండి మమ్మ రక్షించుటకు మీ ప్రభుత్వం పూనుకొనుటలేదు (పై పెచ్చు యధాతధపు ఒడంబడిక అమలుజరువుటలో విఫలమయింది అని అంగీకరిస్తూ మీ ప్రభుత్వం ఆ ఒడంబడికను అమలుపర్చుటకు, యిచ్చట నిర్బంధ యంత్రాన్ని ప్రజలపైకి వదలింది). ప్రజలే తమ ఆస్తిపాస్తుల రక్షణకు దిగినట్లయితే "సంక్షోభం" ఏర్పడుతుందని సెలవిచ్చారు. ప్రజల ఆస్తియంటే తమకూ, తమ ప్రభుత్వానికి ఎంత చులకనో; నైజాంతో రాజీపడుటకు మీ ఆవేదన స్పష్టపర్చారు. మా జీవితాలు మీ మచ్చు పెండ్లిండ్లలో ఏమవుతాయో ఆలోచించే ధోరణియే మీ కేంద్ర ప్రభుత్వ నాయకులలో లోపించిందని మీరు చెప్పిన పై వాక్యాలు మాకు స్పష్టం జేస్తున్నాయి.

మీవిశాఖ ఉపన్యాసంలోనే నౌకాపరిశ్రమను ప్రభుత్వం స్వాధీనం జేసుకొనదని పెట్టుబడిదార్లకు పదేపదే హామీలు యిచ్చారు. మీ ప్రభుత్వ సభ్యులందరూ రోజూ అసెంబ్లీలో యిదేపాట పాడుతుంటాడు. మరోపక్క-నైజాం గుండాల దాడులనుండి ప్రజలఆస్థిపాస్థుల రక్షణ వచ్చేటప్పటికి ఎంతచులకన మీకు! మీరు మా ఆస్థులను రక్షించ లేకపోగా, మేమురక్షించుకొనుటను గూడానిషేధిస్తున్నారు. మీప్రభుత్వం క్రింద పెట్టుబడి దార్ల ఆస్థులకు గ్యారంటీ - ప్రజా ఆస్థిని గుండాలు కొల్లగొట్టుటకు సర్వస్వాతంత్ర్యమూనా పండిట్ జీ? ఇదేనా మీ ప్రజాతంత్రం?

మా మార్గం

ఆంధ్ర ప్రజలంతా భవిష్యత్తును ఆలోచించి మీ సలహాను పాటించ లేమని స్పష్టపర్చుటకు విచారపడుతున్నాం. మా రాష్ట్ర వాంఛను తూలనాడిపై మాదోపిడీకి యితర పెట్టుబడిదారులకు వసతులు కల్పించుటకు మీ మార్గం తోడ్పడుతుంది. సరిహద్దు ఘటనలపైన నైజాం సమస్య యెడ మీ యీబాటను ఆంధ్రులం అంగీకరించలేం. మా మార్గం మాకు స్పష్టంగానేవుంది. ఆంధ్రలందరం ఐక్యతతో మా రాష్ట్రాన్ని సాధిస్తాం. విశాలాంధ్ర సాధనకు, మా తెలంగాణా వీరులకు శక్తికొలదీ సాయపడుతాం. మా ఆస్థిపాస్థుల రక్షణకు మా స్వశక్తితోనే కృషిచేస్తాం. నైజాం గూండాలకు తగిన పాఠంజెప్పి మేంగూడా తెలంగాణావీరుల సంతతివారమే అని రుజువుపర్చుకొంటాం. మీమీద ఆధారపడి యింత వరదాకా మా చేతులు కాల్చుకొనటం, మీ స్వభావాన్ని గుర్తించలేకపోవటం మేం జేసిన లోపమని నేడు గుర్తిస్తున్నాం.

ఈ జాబులో యింత నిర్మొగమాటంగాను యింత పొడవుగాను మా "స్థానిక సమస్యలు" మీ దృష్టికి తెచ్చి, మీ కాలాన్ని హరించినందుకు క్షమిస్తారని ఆశిస్తాను.

ఇట్లు,

విజయవాడ, 25-3-48 } సత్వర రాష్ట్రసిద్ధికి పాటుబడే ఒక ఆంధ్రుడు.

(7 వ పేజీ తరువాయి)

వాళ్ళు చేసింది తప్పని పిల్లలకు చెప్పడమే గాకుండా — వాళ్ళలో కూడా మంచి గుణాలున్నాయనీ-చేసిన తప్పు సరిదిద్దుకోగల శక్తికూడా వాళ్ళకున్నదనీ వాళ్ళుతెలుసుకునేట్టు చేయాలి. మనం అలాచేసిన పక్షంలో పిల్లలకు కోపానికి బదులు-చేసిన తప్పులు దిద్దుకోవాలన్న సద్బుద్ధి కల్గుతుంది.

పిల్లలను శిక్షించడాన్ని గురించి మీ ఉద్దేశ్యమేమిటి? ఈ శిక్షించడం ఎప్పుడూ మితంగా ఉండాలి. పిల్లల ఆత్మగౌరవాన్ని భంగపరచరాదు. దెబ్బలు కొట్టడం-గోడకుర్చీ వేయించడం-కోదండం తీయించటం-మొదలైన శిక్షలకు మేము పూర్తిగా వ్యతిరేకులం. వాటివలన పిల్లలలో భయం ఎక్కువై-ఒకరకమైన దాస్యబుద్ధినిప్రేరేపిస్తుంది. పిల్లలను కొట్టడమనేది సర్వత్రా పనికిరాదు.

ఇహ-ఆఖరు విషయం: పనిచేయడాన్ని గురించి సామ్యవాద సమాజంలో యిది ప్రత్యేక ప్రాముఖ్యంగల విషయం, పనిచేయడ మనేది ఒక అవసరంగా, ఒక గౌరవనీయ విషయంగా భావించే వ్యక్తుల్నిగా పెంచాలి పిల్లలను.

ప్రఖ్యాత రష్యన్ విద్యావేత్త-యుషిన్‌స్కీ యీ విషయంలో యిలా రాశాడు: "పిల్లలు ప్రతిపనీ తామే చేయాలని ఉబలాట పడతారు. వాళ్ళ ఉత్సాహాన్ని భగ్నంచేసే కంటె-ఏదో ఒకటి వాళ్ళకు చేతినిండా పని కల్పించినప్పుడే వాళ్ళు సంతోషం పొందుతారు."

ఆరోగ్య వంతులైన పిల్లలందరకూ ఏదో ఒక పని చేయాలన్న సహజవాంఛ ఉంటుంది. అందుచేతనే పిల్లలు చేసేదేమీలేక చెడిపోకుండా మేము వాళ్ళ యీసహజ వాంఛను ప్రోత్సహిస్తాం. ఇది బాలబాలికలకిద్దరికీ వర్తిస్తుంది.

అంతేగాక-పిల్లల ముఖ్యమైన వృత్తి చదవడమనీ, చదవడమనేది, వాళ్ళ విద్యుక్త ధర్మమని వాళ్ళు గుర్తించాలనీ మేము వాంఛిస్తాం.

సోవియట్ యూనియన్‌లో సామ్యవాదాన్ని నిర్మించడమనే మహత్కార్యానికి దోహదం చెయ్యగల ఉజ్వల సంతతిని తయారు చెయ్యడానికి ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సమిష్టి కృషి ఎంతేనా అవసరం.

స్టేజి నిర్మాణానికి సూచనలు

నాటకాలు వేయడానికి ప్రతిపూర్యోనూ నాటక శాలలుండవు. బహిరంగ ప్రదేశాల్లో వేయవలసివుంటుంది. అందుకు స్టేజినిర్మాణాన్ని గురించి తెలుసుకోడం అవసరం - బల్లలతో గాని, వెదురువాసాలతోగాని మట్టితోగాని నిర్మించవచ్చు - ఎత్తుపల్లాలు లేకుండా చదునుగా వుండాలి - అడుగుభాగం బెసక్కుండా పోటీలతో నిలబెట్టుకోవాలి.

కొలతలు :

కనీసం పొడుగు 20 అడుగులు, వెడల్పు 15 అడుగులు - ఎత్తు 8 అడుగులు.

భూమినుండి స్టేజిఎత్తు ప్రేక్షకులసంఖ్య ముందుగా అంచనా వేసుకుని నిర్మించాలి - 1000 లోపులో 1½ అడుగులు; 1000 కి పైగా 5000 కు లోపుగా వుంటే 3½ అడుగులు; 5000 కు పైగా 10,000 కు లోపుగా వుంటే 5 అడుగులు - ఆపైగా ఎంతవున్నాసరే 6½ అడుగు లుండాలి.

శబ్దం :

మైక్ సౌకర్యాలు లేనిపరిస్థితిలో శబ్దం హెచ్చుచేస్తూ గుంభనగా వుండటానికి పందిరి మీద 4 వరుసల్లో కుండలు బోర్లించాలి. మూతులువదిలి తతిమ్మాప్రదేశాన్ని దట్టంగా మూసేయాలి. ముందు ప్రేక్షకులకు అవి కన్పించకూడదు.

తెరలు :

తెరలు సీనరీతో అద్దెకుతేవడం కష్టం - తెచ్చినా ప్రతిదృశ్యానికి సరిపోయేవి లభ్యం గాకపోవడమో, వికృతంగావుండడమో జరుగుతుంది. అందుచేత ఆయాదృశ్యాల్లో ప్రధాన భావాలను, రసాలను ద్యోతకం జేసేవిగా మాత్రమే రంగులతెర లుండాలి.

ఎర్రతెర : యుద్ధం, క్రోధం, వైరం.

తెలుపు : శాంతం, శృంగారం, కల్యాణం.

నలుపు: దుఃఖం, కుట్ర.

ఈ మూడింటిని అమర్చుకోడం కష్టమైతే నాటకంమొత్తాన్ని ఒకే వెనుకతెరతో నడిపెయ్యవచ్చు - అది నీలిరంగుదై వుండటం అవసరం - అభినయం స్పష్టంగా కన్పిస్తుంది. ఆరంగులోనే సైడుకర్టెన్లు, జాలర్లు వుండాలి. సైడుకర్టెన్లు వెడల్పు 1½ అడుగు, పొడుగు స్టేజి ఎత్తుతో సమానంగావుండాలి. నిర్మించినస్టేజిలో చుట్టూ తిరగడానికి తగినఅవకాశం వుంచుకుని తెరలను అమర్చుకోవాలి - ప్రవేశ నిష్క్రమణాల్లో నటులకు కష్టం వుండకూడదు.

డాక్టరు రాజారావు

ఆంధ్ర ప్రజానాట్యమండలి కార్యదర్శి

ముందుతెర రెండురకాలు, ఒకటి 'డ్రాపు' రెండవది 'ప్రిసీనియం'; డ్రాపు పైనుండి క్రిందికి, క్రిందనుండి పైకి చుట్టుకుంటుంది. ప్రిసీనియం రింగులసాయంతో ఒకప్రక్కనుండి మరొకప్రక్కకుగాని రెండుముక్కలుగా తెరుచుకోడంగాని జరుగుతుంది. డ్రాపుకంటే ప్రిసీనియం సుఖం. ఈతెర చాలా దళసరిగా చుట్టూబోర్డరుతో అందంగావుండాలి.

జాలరు కట్టుకోడంలో కనీస ఎత్తును గుర్తులో వుంచుకోవాలి. మొత్తం తెరలు అమర్చుకోగా రంగంయొక్క గర్భం కనీసం 15 అడుగుల పొడుగు, 10 అడుగుల వెడల్పు, 7½ అడుగుల ఎత్తులోవుంటే సౌకర్యంగాను, గంభీరంగాను, ప్రేక్షకునికి ఆకర్షణీయంగాను వుంటుంది.

లైట్లు

కరెంటు అన్నిచోట్లా వుండదుగాబట్టి గ్యాస్ లైట్లమిదనే ఆధారపడాలి. పెట్రొమాక్సు లైట్లకు టాంకులు దిగువ భాగంలో వుంటంచేత నటకుని అభినయానికి చీకటి వస్తుంది కాబట్టి అవి పనికిరావు. బిజిలీ లైట్లకు టాంకులు పైకి, దూములు సూత్రంగా క్రిందికి వుంటాయిగాబట్టి వాటినే ఉపయోగించుకోవాలి. లైట్లను గర్భంలో నడినెత్తిన కట్టుకోగూడదు. ముఖంమీద చీకటిపడ్తుంది. ముందు తెరకు ఒక అడుగు అవతల అమర్చుకోవాలి. కనీసం మూడులైట్లుండాలి. ఉచ్చితంగా స్టేజికి 7 అడుగుల ఎత్తులో దూములుండాలి. రంగంమీద వెల్తురు ప్రేక్షకుల మీదకు వెళ్ళకుండా అట్టలతో షేడ్లుకట్టుకుంటే ప్రేక్షకుడు స్పష్టంగా అభినయాన్నిచూచి ఆనందించ గల్గుతాడు.

వాయిద్యాలకు స్టేజి ముందుభాగంలో ప్రత్యేకంగా యేర్పాట్లు చేసుకోవాలి. వాయిద్యాలను నడిపే వ్యక్తులు ప్రేక్షకులకు అడ్డురాకుండా, శబ్దాలకు ఆటంకంలేకుండా వుండేటట్లు చూసుకోవాలి. ప్రేక్షకులను స్టేజీకి 10 గజాల దూరములో కూర్చోబెట్టడం ముఖ్యం.

ప్రదర్శనానికి రంగస్థలం హృదయం — మొదట ప్రేక్షకుని ఆకర్షించేది రంగ స్థలమే. దాని అలంకరణ స్వభావసిద్ధంగా నిర్మించుకునే బాధ్యత కళాకారునిదై వున్నది.

(5 వ పేజీ తరువాయి)

కప్పులేని తనకుటీరానికై బూడిదరాసులు వెతుకుతున్నాడు. మాతృహృదయం బిడ్డను గుర్తించింది. అతనువిలువునా కూలిపోయాడు. "స్వ - తం - త్ర - భా - ర - త - దే-శ-ం-" పెదవులు వణికాయి. ఆరిపోయిన అగ్నిజ్వాలలో అతని గుండె భగభగమండింది. ధన్యవాదాలర్పించాడు సహాయానికి వచ్చిన సోదరులకి. కారకంచుల కుటీరంలో ఆతిధ్యం స్వీకరించమన్నాడు. శోకమూర్తి హృదయభారానికి సోదరవీరులు హృదయమిచ్చారు.

తెల తెలవారుతూనే కారు హారన్లతో సరిహద్దు రక్షకులు వచ్చారు. గూండాలకోసం గాలించారు. వారికోసమే గతరాత్రి నైజాము ప్రజారక్షకులు వచ్చేరట. తెలంగాణాగూండాల కారణంగా ఊరు వల్లకాడయిందట. భోజనానికి పిలిచిన ఫలితం అతన్ని ఇనుపసంకెలలు ఘల్లుఘల్లుమని స్వ-తం-త్ర-భా-ర-త-దేశంలో అంధకారంలోకి యీడ్చాయి.

* * *

"నువ్వు ఆజాద్‌వి. మళ్ళా వచ్చేవేం" అంటున్నట్లుగా ఇనుప కటకటాలు కిర్రు కిర్రుమని మూసుకున్నాయి. "మర్మమెరుగని మానవుడివి. జీవితమింతేలే" అని వెక్కిరిస్తున్నట్లుగా తాళం క్లిక్‌మంది.

రేడియో ఎలా పని చేస్తుంది?

ప్రపంచంలో నేడున్న విజ్ఞానం ఒకేసారి అభివృద్ధి చెందినదికాదు. కొన్ని యుగాల నుండి శాస్త్రజ్ఞులు చేస్తున్న తీవ్రకృషి ఫలితంగా అభివృద్ధి చెందుతూ నేటిదశకు వచ్చింది. ఇంతటితో ఈ అభివృద్ధి ఆగదు. మానవునికి సుఖ సంపదలపై ఆసక్తి వున్నంతకాలం ఈ శాస్త్రాభివృద్ధి పురోగమిస్తూనే వుంటుంది. ఉదాహరణకు "వార్తలు ఏకాలంలోయెలా అందించబడుతూంటవి" అనే విషయాన్ని తీసుకొని ఈ అభివృద్ధి యెలా పరిణామం చెందినదో చూద్దాం.

పూర్వకాలం అంటే శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చెందకమునుపు వార్తలు ఒక ప్రాంతాన్నుండి మరొక ప్రాంతానికి ఎలాచేరేవి? ఆ రోజుల్లో నేడు మనకున్న ప్రయాణ సౌకర్యాలు- రేడియో, టెలిఫోన్, వైర్‌లెస్ మొదలయిన నవీన వార్తావాహక యంత్రాలు లేవు. వార్తలను తీసుకువెళ్ళేవారు కాలి నడకనో లేక గుర్రాలపైనో కీకారణ్యాలగుండా ప్రయాణం చేయవలసి వచ్చేది. సాధారణంగా ఈ వార్తాహరులు దొంగలవల్లనో లేక క్రూర మృగాలవల్లనో గమ్యస్థానం చేడుకోలేక పోయేవారు. అందువల్ల వార్తలు అందటానికి కొన్ని రోజులు, వారాలు, నెలలు ఒక్కొక్కప్పుడు సంవత్సరాలుకూడా పట్టేది. కాని నేడు మనకు ఆ కష్టాలు లేవు. విజ్ఞానశాస్త్రం అభివృద్ధి చెందిన ఫలితంగా మనము రేడియో మొదలయిన నవీన యంత్రాలను పొందగలిగాం. దీని సహాయాన వార్తల్ని తక్కువ కాలంలో (సెకన్లు లేక నిముషాలలో) స్వల్ప ఖర్చుతో ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు పంపగలుగుతున్నాం.

అయితే రేడియో అతి తక్కువకాలంలో వార్తల్ని ఎంత దూరమైనా ఎలా పంపగలుగుతూన్నది? శ్రావ్యమైన సంగీతాన్ని, వివిధ దేశాల వార్తల్ని వినటానికి మీరు ప్రతిరోజు రేడియోవద్దకు వెళ్తుంటారు (మీ గ్రామంలో రేడియోవుంటే). కాని మనకు అమితానందాన్ని కలిగించే రేడియో ఎలా పనిచేస్తుందో మీరెప్పుడయినా తెలుసుకొనటానికి ప్రయత్నించారా? లేదు. ఈ క్రింది వ్యాసం చదివితే రేడియోఎలాపనిచేస్తుందో మీకుబోధపడుతుంది.

వార్తల్ని ప్రకటించేది ట్రాన్సుమిటింగ్ స్టేషను. యివి మనదేశంలో మద్రాసు. హైద్రాబాదు, మైసూరు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ మొదలయినచోట్ల వున్నాయి. ప్రకటించిన వార్తల్ని మనకు అందించేది రిసీవింగు స్టేషన్. ఇదే మనం వినే రేడియోసెట్టు. ట్రాన్సుమిటింగ్ స్టేషను పనిచేయాలన్నా లేక రిసీవింగు స్టేషను పనిచేయాలన్నా విద్యుచ్ఛక్తి అవసరం.

ట్రాన్సుమిటింగ్ స్టేషనులో మైక్రోఫోను అనే యంత్రం ముందు ఒకవ్యక్తి పాటపాడినాడనుకుందాం. మైక్రోఫోనులో ఒక పలుచని లోహపు రేకు, దానికి రెండువైపుల రెండు బొగ్గురేకులు వుంటాయి. పాటయొక్క తరంగాలు యీ రేకులపై పడినప్పుడు అవి కంపించి పాటయొక్క శబ్దాన్ని హెచ్చు చేస్తాయి. ఈ హెచ్చయిన శబ్దతరంగాలు విద్యుచ్ఛక్తివల్ల చంచల (కదలు) విద్యుత్ ప్రవాహంగా మార్చబడి యాంప్లిఫైయర్ అనే

మంతెన రామరాజు

మరొకయంత్రం వద్దకు వెళ్తాయి. ఈప్రవాహబలం స్వరంయొక్క కంపాన్నిబట్టి మారుతూ వుంటుంది. యాంప్లిఫైయర్ తనవద్దకు వచ్చిన తరంగాలను యింకా హెచ్చుచేసి ట్రాన్స్మిటర్ అను మరొక యంత్రానికి పంపుతుంది. ఈ ట్రాన్స్మిటర్ తరంగాలను క్రమప్రకారం సరిచేసి ప్రక్కనేయున్న వార్తలనంపు ఆకాశ స్తంభానికిపంపుతుంది. ఈ ఆకాశ స్తంభం చాలా ఎత్తుగా ఆకాశంలోకి వుంటుంది. యిది తనవద్దకు వచ్చిన విద్యుత్‌శబ్దతరంగాలను ఆకాశంలోని అన్నివైపులకు వెదజిమ్ముతుంది. ఈవిధంగా మైక్రోఫోను ముందు పాడినపాట ఆకాశ స్తంభం గుండా బాహ్య ప్రపంచంలోకి వస్తుంది. అయితే, ఇక్కడ మీకొక సందేహము కలుగుతుంది. మద్రాసు ట్రాన్సుమిటింగు స్టేషనులో పాడిన పాట మన రేడియో సెట్టుకు ఎలా వస్తుంది?

వార్తలనంపు ఆకాశ స్తంభం వెదజిమ్మిన తరంగాలు "ఈథర్"లో సెకనుకు 186000 మైళ్ళ వేగంతో ప్రయాణం చేస్తాయి. ఈథర్ ఒక విచిత్రమైన సాధనము. దీనికి రంగు, రుచి, వాసన, ఆకారం వుండవు. గాలికివలె ఒత్తిడిశక్తి కూడా వుండదు. అన్ని ప్రదేశాల్లోను వుంటుంది. ఈథర్ తీసుకువచ్చే విద్యుత్‌శబ్ద తరంగాలు రిసీవింగు స్టేషనులో (మన రేడియో) వుండే వార్తను గ్రహించు ఆకాశ స్తంభముకు తగిలినప్పుడు ఆ స్తంభం వాటికి విద్యుదాందోళనను కలిగించి ట్యూనర్ అను మరొకయంత్రానికి అందిస్తుంది. ఈ వార్తను గ్రహించు ఆకాశ స్తంభం గాలిలోకి ఎత్తుగా వుంటుంది. రెండు కర్రలమధ్య ఒక లోహపు తీగె వ్రేలాడుతూ వుంటుంది. ఈ స్తంభాలు లేకపోయినా తీగె లేకపోయినా కూడా మన రేడియో మనకు పాటను వినిపిస్తుంది. కాని అంత స్పష్టంగా వినిపించదు. ట్యూనర్‌లో సన్నని తీగలుంటాయి. దీనివల్ల మనకు కావలసిన స్టేషను నుండి వార్తలను వినవచ్చును. ట్యూనర్‌నుండి తరంగాలు రెక్టిఫయర్ లేక యాంప్లిఫయర్ అనే మరొక యంత్రానికి వెళ్తాయి. వీటిలో అతి విచిత్రమైన "వాల్వు" అనే సాధనం వుంటుంది. యిది తరంగాలలోని వూగులాటను తగ్గించి ఒక దిశకు పంపుటయే కాక వాటిని వృద్ధి చేస్తుంది. ఈ వాల్వులు ఎన్ని ఎక్కువగా వుంచిన అంత హెచ్చుధ్వని వస్తుంది. ఇక్కడ సరిచేయబడిన తరంగాలు లౌడ్ స్పీకరు లోనికి వెళ్తాయి. (లౌడ్ స్పీకరును మనం బహిరంగ సభలలో వుపయోగిస్తాం. ఎక్కువమందికి వినిపించేటందుకు యిది పనికి వస్తుంది.) లౌడ్‌స్పీకరు వాటిని హెచ్చు స్థాయిలో మనకు వినిపిస్తుంది. ఈ విధంగా ట్రాన్సుమిటింగు స్టేషనులో పాడిన పాట వున్నది వున్నట్లుగా మనకు రిసీవింగు స్టేషనులో వినిపిస్తుంది. ఇదేరేడియోపనిచేసేవిధం.

డాలర్ రాజ్యంలో....!

అమెరికాలోని శ్రామికవర్గం పెట్టుబడిదారీ విధానాన్ని గురించి ఏ విధంగా తలపోస్తున్నదో తెలుసుకోవాలని ఒక సోవియట్ పత్రికా విలేఖరి కుతూహల పడ్డాడు. అమెరికా ఫాక్టరీలో పనిచేసే ఒక సామాన్య కార్మికుని వద్దకెళ్ళి "పెట్టుబడిదారీ విధానం గురించి మీ ఉద్దేశమేమండీ!" అని అడిగాడు. ఫాక్టరీ వర్కరు. "అయితే మీరు ప్రశ్నించేది వ్యక్తిగత ప్రాబల్యం క్రిందవున్న పరిశ్రమల గురించేనా?" అని ప్రశ్నించాడు. సోవియట్ విలేఖరి "అవును-దాన్ని గురించే" నన్నాడు.

ఫాక్టరీ కార్మికుడు: "ఓ! దానికేమండీ, బంగారంలాంటి వ్యవస్థ కాదూ అది."

పత్రికా విలేఖరి: "ఏమిటీ! బంగారం లాంటిదా? ఎందుకనేం?"

ఫా. కా.: "ఎందుకేమిటీ; అన్ని విధాలా అది బంగారం లాంటిదే. ఇదిగో చూడండి, చక్కగా ఫాక్టరీలో నారోజు పనేదో పూర్తి చేసుకొన్నాను. ఇక చేతులు కడుక్కొంటాను. టంచనుగా ఐదు కొట్టేప్పటికి బయటకొస్తాను. వీధి మొగలో నుంచొని 10 నిమిషాలపాటు ట్రాలీకోసం చూస్తుంటాను. కనుచూపు మేరలో నాకెక్కడా ఆ బండి కనపడదు.

"ఇదే సమయంలో మా యజమాని అతి సుందరమైన కారును ఒయ్యారంగా నడుపుకుంటూ పోతుంటాడు. నన్ను చూచి కారును ఆపి, తలుపులు తెరచి ఒయ్యారంగా వొంగి "రండి, నిల్చున్నారేం, ట్రాలీలు ఆగే, దీని తరువాత స్టేషన్‌వరకూ మీరు రావచ్చు" అని ఆహ్వానించి కారు నడపమంటాడు. నేను కారులో ఎక్కిన తరువాత నా గమ్యస్థానము ఎంతదూరమని అడుగుతాడు. నేను పది మైళ్ళుంటుందని జవాబు చెబుతాను. "అయ్యో పాపం; ఈ కారులోనే తీసికెళ్ళి మీ యింటివద్ద దిగబెట్టేవాణ్ణే పాడు పనులు. ఇంటివద్ద అతి జరూరైన టెలిఫోను కాల్ ఒకటి ఉండి చచ్చింది;" అంటూ ఆయన ఊరికే యిదయి పోతుంటే ఇంక నేనేమంటాను. సరే నడవండి అంటూ మా యజమాని ఇంటికే కారును పోనిస్తాను.

"గుమ్మంలో దిగ్గానే మా యజమాని టెలిఫోన్ కాల్ గురించిన ప్రసక్తే మర్చిపోతాడు. చల్లటి పానీయాన్నొకదాన్ని తెప్పించి దాన్ని నాకందిస్తూ 'వచ్చిన వాళ్ళెట్లాగూ వచ్చారు; ఈ రాత్రి భోజనం ఇక్కడెందుకు చేయ గూడదూ? తమ భోజనమవ్వంగానే కారులో తీసుకెళ్ళి మీ యింటివద్ద దిగబెడతానుగా' అని అంటాడు. నేను సరేనంటాను. ఇక ఆ రాత్రికిక ఓం! మధురాతిమధురమైన పిట్ట మాంసాన్ని, పులుసుకూరలు, హాయినిగూర్చే చంపానే, కాఫీ, మొదలైన పానీయాలు-సాపాటు చేస్తాము; మనోహరమైన ఒక గదిలో కూర్చొంటాం: ఊసూ, పలుకూ చెప్పుకొంటూంటాం. ఇంతలోనే మా యజమాని అంటాడు: "అబ్బా, ఇప్పుడింటికెళ్ళి ఏం బావుకొంటారు. ఇప్పటికే చాలా ప్రొద్దుపోయింది లెద్దురూ! ఎల్లాగునా ఉదయమయేప్పటికి పనిలోకి రావాలాయె"

"ఈ రాత్రికిక ఇక్కడే కాలక్షేపం చేయగూడమూ? తెల్లవారగానే పనిలోకి మిమ్మల్ని వెంట బెట్టుకొని కారులో తీసుకెళ్తాగా?" అని అంటాడు.

ఆసంహా కూడా నాకోమాదిరిగా మంచిదిగానే తోస్తుంది సరే లెండి అంటాను.

ఈ మాటలు వినేప్పటికి సోవియట్ పత్రికా విలేఖరి కనుబొమ్మలు విభ్రాంతిని సూచిస్తూ పైకి లేచిపోయాయి. ఆశ్చర్యంగా అంటాడు. "అయితే, మీరు చెప్పేదీ - ఆఁ, ఈ స్వర్గధామమంతా పెట్టుబడిదారీ సమాజంలోనే అక్షరాలా జరిగిందనే చెబుతున్నారా?"

ఫా. కా: "ఆఁ! మరేమి టనుకొన్నారు"

కార్మికుడు చెప్పిన ఈ సమాధానంలో కూడా సోవియట్ పత్రికా విలేఖరి కెక్కడా నమ్మకం దొరకలేదు. ఇంకా ఆ కార్మికుణ్ణి గుచ్చి గుచ్చి అడిగాడు. "సరే కానీ. నీవు చెప్పిన విధంగా నీ కెన్నడైనా జరిగిందా?" "అబ్బే!" కార్మికుడు ఒప్పుకొన్నాడు. "నాక్కాదండీ బాబూ, నాకు తెలిసివున్న ఒక అమ్మాయికండీ...."

—(డైలీవర్కర్ నుండి

(1 వ పేజీ తరువాయి)

చాలి. ఖండించుటేగాదు నిర్బంధ వ్యతిరేక ఉద్యమాన్ని నడుపాలి.

ఈ కార్యక్రమ నిర్వహణలో అతివాదులపై ప్రత్యేక బాధ్యతవుంది. కాంగ్రెస్ ప్రభుత్వాల పెట్టుబడిదారీ రాజకీయాలను నిరశించే అతివాద పక్షాలన్నీ ఐక్యమవ్వాలి. బ్రహ్మాండమైన ప్రజాప్రదర్శనలు లేవదీయాలి. ఈ నిరంధ విధానమును ఓడించుటకు ప్రజాహక్కుల కొరకు వీరోచిత పోరాటాలు నడపాలి. నిర్బంధ విధానం ప్రజాఉద్యమాలను అణచ లేదని చాటాలి ప్రజాఐక్యతను ప్రదర్శించాలి.

ఆంధ్ర యువకులు నేటి యీప్రభుత్వ నిర్బంధ విధానాన్ని సాగనీయరాదు. ప్రజా ఐక్యతను నిర్మించాలి. ప్రజాహక్కుల కొరకు పోరాటాలు నడపాలి. యువకులు యీ పోరాటాలలో ప్రథమశ్రేణిలో నిల్వాలి. అప్పుడే నేటి నిర్బంధవిధానాన్ని జయప్రదంగా ఎదిరించగలం. ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకొనిపోగలం. సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థను నాశనం చేయగలం. వీర తెలంగాణాను సంరక్షించుకోగలం. ప్రజాస్వామిక పరిపాలనను నెలకొల్పి ప్రజాహక్కులను సాధించగలం.

వీరేశలింగంగారి వర్థంతి

ఏప్రియల్ 26వ తేది

సంఘోన్నతికి సర్వస్వము ధారపోసిన త్యాగమయుడు, సంస్కరణోద్యమ పితామహుడు అయిన శ్రీ వీరేశలింగంగారు 1848 ఏప్రియల్ 26వ తేదీని అస్తమించారు. ఆయన శత సంవత్సర వర్థంత్యోత్సవము అభ్యుదయాభిలాషులందరితో కలిసి విద్యార్థి, యువజనులందరూ జయప్రదంగా చేయ కోరుతాం.

యస్. వి. నరసయ్య,
అధ్యక్షుడు
ఆంధ్ర యువజన ఫెడరేషన్

(3 వ పేజీ తరువాయి)

అమరసంగీతం ! వసంతపరవశత్వం ! స్వతంత్ర మహాప్రసాదం ! జై స్వతంత్ర భారతీ, జై మహాకాళీ ! జై సాయిబాబా ! జై డబ్బుసంచులూ ! జై, జై, జై !!

విప్లవం - అశాంతి విప్లవం ! వర్ధిల్లుగాక !! అజాదీ జిందాబాద్ ! అమరజీవి నెహ్రూ జిందాబాద్ ! పటేళ్లు, కళావార్లు, సుబ్బరాయన్లు, వారి వేటకుక్కలూ, ఊరకుక్కలు అందరికీ జిందాబాద్ !!.... మీరంతా అంటున్నారా ?....

ఆఁ ! ఏమిటీ ? ఈ అనంత ఆనందంమధ్య అంతరాయం ? ఏదో మూలనుంచి నీరసమైన మూలుగులు, కీచుగొంతుకులు వినవస్తున్నట్టున్నాయే !.... అదుగో ఆ మూలనుంచే లాగుందే — బుచ్చంపేట మహామన్యారణ్యాల్లోంచికూడా భూతాల కేకలేనా ? అయ్యో ! ఇటు అమల్నేరునుంచికూడా — ఇటూ అటే మిటీ - అన్నిచోట్లనుంచీకూడా ఈ భూతాలే ! వీటి దుంపతెగ, వీటి కడుపులు చూడండి. ఎంత లేసిలోతుల్లో ఉన్నాయో ! ఎముకలగూళ్లు ! పాడు పిశాచాలు. ఒట్టి కరువుపీనుగులు ! ఎప్పుడూ "ఆకలి ! ఆకలి" అంటూ ఒక్కటే రణగోల !

ఆఁ దానికేముంది లెండి: ఆ బీదరపులు అరవడం వాటికీనాడు కొత్తా ఏం ? మామూలేగా ! కాకపోతే, చక్కగా డబ్బపండులా ఒక్క రక్తబొట్టు రాలకుండావచ్చిన ఈ పసిడి బంగారంలాంటి స్వతంత్రాన్ని చూచి విశేషంలా గుటకలు మింగుతూ, నేత్రపర్వంగా ఆనందించ లేక వాళ్ళకిదేం పోయేకాలం చెప్పండి.

ఆ ధనరాసులు, ఆ ధాన్యరాసులు చూస్తేనే వాళ్ళకిక్కట్టదు ! ఊరికే కళ్ళల్లో కారం కొట్టు కొంటారు ! ఓర్వలేని వెధవన్నలు ! ఎప్పుడూ పిచ్చికుక్కల్లా మొరగుతూండటమేగా వాళ్ళపని. పెద్దా, పిన్నా ; యజమాని, రక్షకుడు అన్న తారతమ్యంలేని మూర్ఖులు !

స్వతంత్రం వచ్చిందిరా అబ్బాయీ అని అంటే ఏమైనా నమ్ముతారా, ఏమన్నానా పీనుగులు ! పైగా స్వతంత్రమొస్తే మరి మాకు తిండేదీ, గుడ్డేదీ, ఉండటానికి ఇల్లో" అంటూ తిరిగి మనపై యక్షప్రశ్నల వర్షంకూడా కురిపించబోతారు. నీళ్ళగిన్నెలో జాబిల్లినిచూచి అదినాక్కావాలని ఏడిస్తే, ఎవరితరం - తెచ్చి వీళ్ళ ఏదాన్ని కొట్టడానికి ?

అదికాకపోయినా మనస్వరాజ్యం, ముక్కుపచ్చలారని పసిబిడ్డాయె ! ఈ పిశాచాల గొంతెమ్మకోర్కెలు తీర్చడం యెవడబ్బతరం.

ఒట్టి చవటపీనుగులు ! ఎప్పుడూ "ఆకలి, ఆకలి" అంటూ అరవడం ఒకటే నేర్చుకున్నారుగాని, వాళ్ళకు సంపాయించుకోడం చాతనయితేగా. ఒకళ్లు సంపాయించుకొంటే ఓర్వలేరు. పైగా "కార్మిక కర్షకులట !" పేరు చూడండి, ఎంత పటాటోపంగా ఉందో ! పీనుగులు ! వీళ్ళకిసాయం, ఆ గుమాస్తాగాళ్లొకళ్లు ! వీళ్ళట — పెట్టీబూర్జువాక్లాసట ; క్లాసు !! వొట్టి దద్దమ్మలు, బానిసబుద్ధులు. పచ్చిదొంగలు - మోసగాళ్లు !!!

చట్టుబండలైన వీళ్ళ బ్రతుకుల్లో తరతరాలుగా వస్తూన్న ఈ కష్టాలన్నీ ఒక్కసారిగా ఎగిరి చక్కబోవడానికి ఇదేమన్నా "మాయాలోకమను" కొన్నారో, ఏమో ! ఛీఛీ ! గుండాగొయ్యి వెధవలు ! స్వరాజ్య స్వేచ్ఛావాయువుల్ని విషపూరితంచేసి పారేస్తూంటేను !

అరరేఁ ! అదేవిటీ, వీళ్ళగురించి మనం మంతగా ఆలన చెయ్యడమేమిటి పిచ్చిగాక పోతేనూ ! వీళ్ళంతా కలిస్తే గోసింబాత లేరు. ఎంతవచ్చినా మైనార్టీయేగా, వీళ్ళుచేసే గోల చూస్తే కొండంత - మనది డెమాక్రాటిక్ రిపబ్లికానిజమ్ - మెజారిటీ పరిపాలనే మన స్వరాజ్య లక్ష్యం : దీన్ని చూచి ఈ అర్భక ముండాకొడుకులగిని ఏమన్నానీలిగారా, మన సుబ్బరాయన్‌గారి వేటకుక్కలు, పటేలుగారి పోలీసులూ ఉండనే ఉన్నారుగా ! అహింసాయుతంగా గాంధీగారి అడుగుజాడల్లో అంచీల మీద వెళ్ళి శాంతిని స్థాపిస్తాయి, మనకిక శాంతి సౌభాగ్యాలు కొల్లలుకొల్లలు ! ఇకనుంచి రెండు చేతులతోనే మనంతినేది.

మరేమిటను కొన్నారు, మనం స్వతంత్రులం, స్వతంత్రదేశం, భూలోక స్వర్గం జై భూలోక స్వర్గానికీ జై ! వేటకుక్కలకీ జై ! డబ్బుసంచులు జిందాబాద్ ! శాంతి విప్లవం జిందాబాద్ ! ఓం, శాంతిః శాంతిః శాంతిః !!

(ఒక వ్యంగరచనకు స్వేచ్ఛానకరణ)

— యస్. సోమరాజు

విశాలాంధ్ర

'సచిత్ర పత్రికలు,' 'సాహిత్య పత్రికలు' 'సర్వతోముఖ వైజ్ఞానిక పత్రికలు' కొల్లలుగా వెలువడే ఈ రోజులలో 'విశాలాంధ్ర' ప్రథమ సంచిక సాహిత్యరంగంలో పేరు గడించిన పెద్దల కథలు గేయాలతో వెలువడింది.

పది పేజీల చిన్న కథ 'నైజాం రాజబంధువు' ముడిసరుకులా దిగుమతి అవబడి. స్వపరస్థలాలకు కాకుండా అగచాట్లపాలయిన ఇతివృత్తంలో నాజీ నైజాము పభుత్వము, రాజబంధువు అహంకారం, దర్పము, ప్రజావిప్లవ పోరాట ఉధృతం బాగా చిత్రించబడ్డాయి,

అదెల్ల మన మేలుకొరకే అని బాపూ మరణాన్ని విలువక్రింద మార్చి లాభాలను గడించే 'ఘరానా పెద్దమనుష్యులకు 'సంతాప సభ' వెలుగుకు తెచ్చి ప్రజల కనువిప్పుకు తోడ్పడింది.

గేయాలలో 'మతభూతం' 'విప్పండి: వికారపు వేషం' ప్రత్యేకించి బాగున్నాయి, మనలో మనం,' 'మెదడుకు మేత' ఆకర్షణీయాలు. మాసపత్రికయినా 'నైజాం' మీద వ్యంగచిత్రం ఇవ్వటం ప్రశంసనీయం. వ్యంగ చిత్రాలు ఇంకా తీసుకువస్తారని భావిస్తాం.

'బాల్యంలో బాపూజీ' నాటికకూడా ఉంది.

పత్రికలో రచనలమీద ఉన్నశ్రద్ధ 'గెటప్' మీదకూడ ఉంటే పత్రిక ఇంకా ఆకర్షణీయంగా ఉండేది.

సంపాదకీయంలో వ్రాసినట్లు "....రాబందుల (మానవ....సం.) కెరగాకండా....మానవులుగా బ్రతకడానికి ముక్కోటి ఆంధ్రుల ఏకైకదీక్ష విశాలాంధ్రవాంఛ....ఆంధ్రరాష్ట్ర నిర్మాణం, విశాలాంధ్ర నిర్మాణానికి మొదటి మెట్టు....కల్లబొల్లి కబుర్లతో కాలయాపన చేస్తున్నవారి (అగ్రనాయకుల....సం) నిజాయితీని కూడ శంకించవలసి వస్తోంది....పదవుల వేటలోను, ముఠాల పోటీలోనూ చూపేశ్రద్ధ తెలంగాణా ప్రజాపోరాటం పట్లగాని....జమీందారీ పెట్టుబడిదారీ సమస్యల పట్లగాని నాయకులెందుకు చూపటంలేదో ఆంధ్ర ప్రజలు ప్రశ్నించారు....కోటిమంది తెలంగణా ఆంధ్రులకు విద్రోహం చేసిన పటేలుగారి యధాతధపు ఒడంబడికనూ, రెండుకోట్ల ఆంధ్ర కార్మిక కర్షకులకు విద్రోహం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక కర్షక వ్యతిరేక చర్యలనూ ఎందుకు నాయకులు శిరసావహిస్తున్నారో ఆంధ్ర ప్రజలు నిర్మొహమాటంగా అడగాలి"....
ఆంధ్రరాష్ట్రనిర్మాణానికి, విశాలాంధ్ర స్థాపనకు కృషిచేసి, విశాలాంధ్రలో, 'విశాలాంధ్ర' ప్రజాపత్రిక అవుతుందని ఆశిస్తాం.

యస్. టి. ఆర్.

చిత్ర జగతి

బొంబాయి సినీటోన్‌వారి

సామ్రాట్ అశోక

దర్శకుడు: కె. బి. లాల్

చరిత్రలో అది, అజ్ఞాత యుగం (Pre-Historic days) రాజ్యం వీరభోజ్యం (Might is right) అనే సూత్రం ఆనాటి రాజకీయ ధర్మం. ఈ సూత్రాన్ని అనుసరించే ఘోరమారణ యుద్ధాలు - రాజులకు శత్రునిశ్శేషం చేయాలనే రక్తదాహం! చరిత్రలోని ఈ మెట్టులో-యూరపులో క్రీస్తు, ఆశియాలో బుద్ధుడు వెలిగించిన శాంతి పుంజాలు.

ఇది చరిత్రకు సంబంధించిన శాస్త్రజ్ఞానం. ఈ చరిత్రాత్మకమైన వాతావరణాన్ని దర్శకుడు చిత్రంలో జొప్పించడంలో - అశోక సార్వభౌముని ఒకవీరయోధునిగా తీసుకొని పాత్రను అతిసునిశితంగా పోషించి తన నైపుణ్యాన్ని ప్రదర్శించాడు.

రాజ్యం వీరభోజ్యం అన్న నైతికునిగా అశోకుడు కళింగరాజ్యాన్ని హతమార్చేప్పుడు ఎట్టిభయానక క్రౌర్యాన్ని ప్రదర్శించాడో, బౌద్ధమతావలంబకునిగా సుదేష్ణ అనే బౌద్ధ సన్యాసిని ప్రసంగానికూడా, అంత శాంతి స్వరూపుడుగా ప్రవర్తించగలిగాడు.

అసాధ్యమనుకొనే రెండురకాల నటనా కౌశలాన్నూ అతిప్రతిభావంతంగా సమ్రాట్ అశోకపాత్రలో నిర్వహించగలగడమే ఈచిత్రంలోని ప్రత్యేక విశిష్టత.

వీణ-సుదేష్ణపాత్రలో వన్య మృగాలను మచ్చికచేసి వశపర్చుకోగల మహత్తర ప్రశాంతత, ముఖంలో మూర్తీభవించి ఉన్నది.

అయితే ఈ ప్రశాంతతను దర్శకుడు సక్రమంగా ఉపయోగించుకోలేక పోయాడు ఆమె కళ్ళను తీక్షణంగా అశోకునిపై ప్రసరింపజేసి కళ్ళల్లోఉన్న ఏవో ఐంద్రజాలికం మూలకంగానే అశోకుడు అహింసావలంబకుడయ్యాడా అనే అనుమానాలను ప్రేక్షకులకు కల్పిస్తాడు.

కధాకధనం మధ్యలో చరిత్రకు చాలా దూరంగా పయనించింది. ఆనాడు అంటే క్రీస్తు పూర్వ 250 సంవత్సరాలనాడు విశృంఖలంగా వ్యాప్తమౌతున్న బౌద్ధమతానికి - వైదిక మతానికి మధ్య ఉన్న



సంఘర్షణను చిత్రించి ఉంటే చిత్రం ఎంతో రాణించి ఉండేది. దానికి బదులు బ్రహ్మదేవ్ అనే బ్రాహ్మణున్ని అశోకునిచే సింహాసనాసీనుణ్ని చేయిస్తాడు. చరిత్రా సత్యాలకు దూరంగా ఉన్న ఈకట్టు కధ చివరికి అనేక అసహజమైన ఘట్టాలకు దారితీసింది. బౌద్ధమతంలోని అహింసా విజయానికి కారణం దానికినాడున్న ప్రజామోద ఆదరణలేనని నిరూపించి ఉంటే చిత్రం ఎంతో విశిష్టమైనది తయారయేది కాని. మాక్స్వెల్‌రచించిన "ప్రేమబలమనే" ఒక ఇతివృత్తాన్ని తీసుకొచ్చి సుదేష్ణ యొక్క ఆత్మబలిదానంతో చిత్రాన్ని ముగిస్తాడు.

ఆనాటి నాగరికతా వాతావరణాన్ని సృష్టించే సెట్టింగులకు విపరీతమైన శ్రమతీసుకొన్నాడు దర్శకుడు.

ఉల్లాస్, షామీమ్‌లు ఉత్తమ నటవర్గానికి చెందిన వారని అనిపించు కొన్నారు.

—సోమరాజు

★

వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ఆంధ్రుల అఖండ విజయం

15-3-48 వ తేదీన కలకత్తాలో జరిగిన ఆలిండియా పోటీలలో ఆంధ్రా ఎమెచ్యూర్ వెయిట్ లిఫ్టింగ్ ఎసోసియేషన్ ప్రతినిధులుగా వెళ్ళిన డి రాజగోపాల్, ఎ. పాండురంగారావుగార్లు ప్రథములుగా గెలుపొందారు ఇప్పుడు వీరు హిందూదేశము తరపున 1948 సం॥ జులై నెలలో ఇంగ్లండులో జరుగనున్న అంతర్జాతీయ పోటీలలో పాల్గొనబోవుచున్నారు.

★

జోహార్లు

కామ్రేడ్ వేగుళ్ళ సత్తిరాజు 1946 నుంచి విద్యార్థిసంఘములో పనిచేస్తున్నాడు వయస్సు 16 సం॥ S. S. L. C. క్లాసు యీ సంవత్సరము చదువు చున్నాడు. రెండురోజులు జ్వరముచే పీడించబడి స్వగ్రామ మగు మండపేటలో 5-3-48 న అకాల మృతి చెందాడు. కామ్రేడ్ సత్తిరాజు ఏ ఆశయము కొరకై పని చేసినాడో ఆ ఆశయములను ముందుకు తీసుకొని పోవుటకు కృషి చేసెదమని శపథము చేయుచు అతని కుటుంబమునకు సానుభూతినందచేస్తూ, అతనికి మా జోహారు లర్పించు చున్నాము

రామచంద్రపురం,
పట్టణ విద్యార్థిసంఘం.

Edited by S. V. NARASAIAH — Published by N. V. Narayana
from Navayuga office, Main Road, Kottapeta, Guntur and Printed at Prajasakti Press, Bezwada